Issued on 4-6-'59



Volume XXI

No. 5

12th December, 1958.
(Friday)

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

NOTE *at the commencement of the speech denotes confirmation from the Member not received in time

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Seventeenth day of the Eighth Session of the 'Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 12th December, 1958

The House met at Nine of the Clock

[MR SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

ANNOUNCEMENT RE RECONSTITUTION OF THE TELUGU GLOSSARY COMMITTEE.

Mr Speaker I have to announce to the House that the Committee to prepare a Telugu Glossary of Legislative, Legal and Administrative terms, which has been appointed by me, on 30-10-1957 has been dissolved and tn lieu thereof, a fresh Committee is constituted with ihe following members.

Names of Members

1 Sri Digavalli Venkata Siva Rao, Bezawada

2 „ Gankapati Krishna Murty, Bezawada

3 „ Kambhampati Satyanarayana, Bezawada.

4 „ Peddinti Ramaswamy Naidu, M L.A

5. „ Boyi Bhimanna, Chief Translator to Government of Andhra Pradesh, Hyderabad

6 „ R B Ramakrishna Raju, M L.A.

7 Sri Ravi Narayana Reddi, M L A.

8 ,, Kuruganti Sitaramayya, Hyderabad

9 ,, Kappagantula Lakshmana Sastry, Assistant Director, Information and Public Relations Officer, Hyderabad.

10. ,, Devulapalli Ramanuja Rao, General Secretary, Andhra Pradesh Sahitya Academy, Hyderabad

11 ,, Mansabjung Bahadur, Hyderabad.

12 ,, Khandavalli Lakshmi Ranjanam, Head of Telugu Department, Osmania University, Hyderabad

13 ,, Kaloji Narayana Rao, M L C.

14 ,, P V Narasimha Rao, M L.A.

(2) The Speaker of the Andhra Pradesh Legislative Assembly shall be the Chairman of the Committee and when he is unable to preside, shall nominate one of the members of the Committee to preside Sri G V Chowdary, Secretary of the Andhra Pradesh Legislative Assembly shall be the Secretary and Convenor of the Committee

(3) The Quorum shall be 5

(4) The Chairman shall have the power to fill up any vacancies that may occur, by nomination

(5) The Chairman shall have the power to appoint Sub-Committees, which will meet at the places specified by the Chairman.

6. The Main Committee shall ordinarily meet at Hyderabad

ఈ సంఘంలో 30 మంది సభ్యులున్నారు అంతమంది అనవసరమని ముఖ్యమంత్రిగారితో సంప్రదించి 14 మందితో క్రొత్త సంఘాన్ని నియమించాను ఈ విషయంలో శ్రద్ధ తీసుకున్నవారి పేర్లే ఇందులో ఉన్నాయి పి వి నరసింహారావుగారు ఇదివరకుకన్న ఎక్కువ శ్రద్ధతీసుకోవాలి ఆనరబుల్ శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు ఈ విషయంలో చాలా శ్రద్ధ తీసుకున్నారు వారు కష్టపడి పనిచేయకపోతే A to D వరకు కూడా పూర్తి

అయిఉండేదికాదు ఇపుడు వారికి క్రొత్తబాధ్యతలు ఉండడంవల్ల ఈ సంఘంలో పనిచేయలేమని అన్నారు అందువల్ల వారిని విడిచిపెట్టవలసివచ్చింది హైదరాబాదులో ఒకటి, బెజవాడలో ఒకటి రెండు సబ్ కమిటీలు పనిచేస్తున్నాయి ఇకముందు కూడా అల్లాగే పనిచేస్తాయి

ఇంతవరకు జరిగిన పని చెబుతాను 21 వేల పదాలతో సెంట్రల్ గ్లోజరీ publish అయినది ఇంగ్లీషుకు హిందీ తర్జుమాలు అవి వాటిని కమిటీ ఎదుట పెట్టాము 7 వేల పదాలకు తెలుగు తర్జుమా చేశారు వీలైనంతవరకు అందరికి అర్థమయేటట్లు ఉండాలనే అభిప్రాయంతోనే తెలుగు తర్జుమాచేశారు A to D వరకు తయారైనది E to Z తయారుకావాలి తయారు అయినంత వరకు అచ్చు వేయించాలని ముఖ్యమంత్రిగారికి సలహాయిచ్చినాము వారు అంతా పూర్తిఅయిన తరువాత అచ్చు వేద్దామని అన్నారు అందరము ఆలోచించి A to Z వరకు పూర్తిఅయినతరువాత అచ్చువేద్దామని నిర్ణయానికి వచ్చాము

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ ఎస్ వేమయ్యగారు ఒక అడ్జర్న్ మెంట్ మోషన్‌కు నోటీసు ఇచ్చారు రూలు 74 క్రింద కూడా motion ఇచ్చారు హరిజనులను ఎవరో పటేలు ఇళ్ల నుండి బలవంతంగా వెళ్ళగొట్టాడని ఈ విషయము రేపు తీసుకుంటాను

శ్రీ కె వెంకటరెడ్డి (నందిపాడు) On a Point of information, Sir నేను వేసిన ఒక ప్రశ్నకు మొదట admit చేసినట్లు వచ్చింది తరువాత disallow చేసినట్లు వచ్చింది

మిస్టర్ స్పీకర్ ప్రశ్నరాగానే మామూలుగా నోటీసు ఇస్తాము తరువాత అంతా పరిశీలించి ఆ ప్రశ్న వేయదగిన ప్రశ్న అవునాకాదా అన్న విషయం యోచించి allow చేయడమో disallow చేయడమో చేస్తాను. నేను ఉత్తరువు వేసిన తరువాత దానిమీద ఇక్కడ చర్చ జరగడానికిలేదు రెండవ సారి disallowed అని వచ్చిందని చెబుతున్నారు కాబట్టి అదే ఖాయం ఇక దానిమీద చర్చలేదు

The final order is that it is disallowed because it does not come under any of the provisions of the Rules My final orders must stand There is no question about it. Otherwise, we cannot get on

శ్రీ కె వెంకటరెడ్డి ఆ ప్రశ్న విషయమై డిపార్టుమెంటునుంచి సమాధానం తీసుకున్నారు ఆ ప్రశ్నే శాసనసభలో వచ్చిందికూడా

మిస్టర్ స్పీకర్ Disallow అయినది విరామ తీర్మానమా లేక ప్రశ్నా? ఇదే ప్రశ్నను ఇంకొక సభ్యుడుకూడ వేశారు అది వచ్చినపుడు supplementary questions మీరు వేయవచ్చును మీ పేరుకూడ దీనిలో కలుపుతారు నేను ఏమి చేయను ? Procedure correct గానే వుంటుంది

శ్రీ కె వెంకటరెడ్డి అప్రశ్న నేను ఒక్కడ్డే వేశాను

మిస్టర్ స్పీకర్ ఇదే ప్రశ్నను ఇంకొక సభ్యుడుకూడా వేశారు. మీపేరు ఇందులో కలిసి వుండక్కరలేదు Supplementary ప్రశ్నలు మీరు వేయండి

శ్రీ కె వెంకటరెడ్డి Vague గా వుందని త్రోసివేశారు

ఇంకొక సభ్యుడు ఈ ప్రశ్నను వేయలేదు Sir

మిస్టర్ స్పీకర్ Chamber లోనికి వచ్చి మాట్లాడవచ్చు

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) అధ్యక్షా, హైదరాబాదు 1953-54 సంవత్సరము ధన వినియోగ లెక్కలు, 1950 లెక్కల తనిఖీ నివేదిక పై ప్రభుత్వ లెక్కల సంఘమువారి నివేదికను సమర్పింప వేడుచున్నాను

DISCUSSION RE ASSIGNMENT RULES

Minister for Revenue (*Sri K. Venkata Rao*) Sir, I beg to move

"That the House may please take up for consideration the new rules of assignment applicable to both Andhra and Telangana regions of this State, copies of which are placed on the Table of the House"

Mr Speaker Motion moved

శ్రీ కె వెంకటరావు గతసారి దీనినిగురించి ప్రశ్నవచ్చినపుడు వచ్చే శాసనసభ సమావేశములో చర్చించుకొని ప్రభుత్వానికి సలహాలు యివ్వవచ్చు నని నేను సభ్యులకు మనవిచేశాను. దాని ప్రకారము ఇవాళ గౌరవ సభ్యుల సలహాలను తీసుకొని అవసరమైన మార్పులు తీసుకొనిరావడానికి సభవారి ముందు పెట్టడము జరుగుతున్నది నిన్న జరిగినచర్చలో సూటిగా కావలసిన points చెప్పారు తమకిచ్చిన ఈ rules లో ఏవిధమైన సూటి మార్పులుచేస్తే వున్న పరిస్థితులను బాగుచేయవచ్చును అన్న సలహాలు చెపితే బాగుంటుంది. మిగిలిన Social Philosophy ఈసందర్భములో ఇక్కడ చర్చించుకోనవసరము లేదు వీటిని చర్చించుకొనడానికి ఇతర సమయము లుంటాయి ఈ రెండు ప్రాంతాల rules ను కలిపి ఒకటే rules ను చేయాలని మన ఉద్దేశము ఈ

పరిస్థితులు ఎందుకు ఏర్పడినవో కారణములు తమకు మనవి చేస్తున్నాను. రెండు రోజులుగా జరుగుతున్న ఈచర్చలో సూటియైన సలహాలు యివ్వమని కోరుతున్నాను ఇప్పుడు 2 sets of rules వున్నవి ఆంధ్రలో G O No 1142 (Revenue) 18-6 54 ప్రకారము, హైదరాబాద్ Land Revenue Act లోని Chapter V, Section 172 క్రింద తయారుచేసిన ఈ నిబంధనల ప్రకారము ఈ రెండింటిని ఏకీకృతముచేసే ఉద్దేశముతో తీసుకొనిరాబడినది ఈరెండు G O లలో ఒకటి Statutory Rules, రెండవది B S O లోని Rules అవడమువల్ల విడిగా ఇవ్వవలసి వచ్చింది కాని ఈ రెండింటిలోని పదార్థము ఒక్కటే ఈ రెండింటిని కలిపే ఏర్పాటు జరుగుతోంది ఈ రెండింటిని కలిపే విషయములో చర్చలో పాల్గొన్నవారు మాట్లాడితే బాగుంటుందని మనవి చేయుచున్నాను ఆంధ్రలో assigned land కు అంకెలు బాగావున్నవి ఇదివరకు పట్టాలుయిచ్చిన వాటికి accounts బాగా వున్నవి Unassigned land కు సరియైన లెక్కలు లేవు తెలంగాణాలో దీనికి సమముగా తలక్రిందులుగావుంది ఈ రెండింటిని సమన్వయము చేయవలసిన అవసరము వుంది నేను ఇప్పుడు ఉజ్జాయింపుగా లెక్కలు చెపుతాను కాని వాటిని నామీద quote చేసి తప్పిందని మాత్రము చెప్పవద్దు సరియైన లెక్కలు తయారుచేయడానికి ఉత్తర్వులు పంపించాము పని జరుగుతోంది కొలదికాలములో వస్తాయి ఆంధ్రలో assigned land కు లెక్కలు వున్నవి ఇక్కడి unassigned land కు ఉన్నవి వున్న లెక్కల ప్రకారము totals చెపుతాను.

Extent of land that can be made available for assignment as reported in 1934 15,40,545 ఎకరాల 84 సెంట్లు ఇందులో ఇంతవరకు జూన్ 1958 ఆఖరువరకు పట్టాలుయిచ్చిన భూమి, భూమిలేనివారికి 73,298 ఎకరాల 28 సెంట్లు, రాజకీయ బాధితులకు 2649ఎకరాల 88 సెంట్లు, ఆస్తి వున్న వారికి 184ఎకరాల 56సెంట్లు— ఇవన్నీకలిపినట్లయితే 2,97,532ఎకరాల 72సెంట్లు అయింది ఇదిగాక ఇంకా 12,30,000 ఎకరాలకుపైగా వుందని అంచనా ఇంక తెలంగాణాలో పోరంబోకులు 15,32,903 ఎకరాలు, గట్టు 6,58,410 ఎకరాలు ఖారీసు కాతా 3,81,364ఎకరాల గైరానుభూమి 6,34,358 ఎకరాలు వున్నవి దీనిలో సహాబాద్,వికారాబాద్ తాలూకాల లెక్కలు చేరలేదని, మిగిలినవన్నీ వున్నవని మనవిచేస్తున్నాను పోరంబోకు, గట్టు, ఖారీసుకాతా, గైరాను, excise from forests కలిపితే ఇప్పుడు నేను చెప్పిన లెక్కలు వస్తవి ఇదీ స్థూలమైన రూపము దీనినిబట్టి మనము ఏమి చెయ్యాలి ? అన్న విషయాన్ని ఇప్పుడు మనము ఆలోచించాలి చర్చలో తమరు పాల్గొనడానికి వీలుగా కొంత analyse చేసి చెబుతాము పాత ఆంధ్ర రాష్ట్రములో ఈ భూములు ఎవ్వరికి ఇవ్వకూడదు అన్న నియమము వుంది

Andhra Provision

The assignment of the following categories of lands is prohibited in the Andhra region

(i) Porambokes (tank-beds, fore-shore of tank-beds, cattle-strands, (grazing lands) and reserved lands (reserved for depressed class members or for any public purpose, such as schools, playgrounds, hospitals, maternity centres, reading rooms, extension of house-sites, panchayat purposes, town sites and lands in the proximity of town and village sites and lands in the proximity thereof,

(ii) Land which has been unoccupied for 18 months and adjoins a reserved forest or an unreserved block of a square mile or more until the Collector has consulted the District Forest Officer and considered any objections, he may have to its assignment,

(iii) Lands containing topes or valuable trees,

(iv) Lands within contonment limits,

(v) Lands reserved under Section 26 of the Forest Act,

(vi) Lands within Port limits,

(vii) Lands near the sea coast within one furlong of highwater mark of the sea,

(viii) Water-course porambokes, namely, margins of canals, channels streams, etc.

(ix) Lands in the vicinity of aerodromes or landing grounds i. e within a belt of 200 yards,

(x) Lands containing minerals, quarries, etc.;

(xi) Padugais, i e lands within the flood-bank of rivers, lanka lands not held on ryot-wari tenure, river accretions and reformed lands for which the former owners have ceased to pay assessment,

(xii) Lands where '*PATI MATTI*' is available, and

(xiii) Any other lands which are required or likely to be required for any public or any special purposes necessary for the provision of amenities to the community or connected with the development of the village

ఇవి యివ్వడానికి వీలులేదు గాని, ఒక proviso ఉన్నది

"Provided, however, that tank-bed lands, foreshore lands and lands under categories (vii), (x), (xi) and (xiii) above, if not immediately required or if their occupation be not objectionable at present, may be leased with a condition for resumption, when required for any public purpose without payment of compensation

ఈరకమైన భూములు తెలంగాణాలో కూడ పట్టామీద యివ్వకూడదు

(i) lands reserved for public purposes, such as, sources of irrigation,

(ii) lands with groves of trees where people are in the habit of assembling periodically for purposes of fairs, jatras or worship,

(iii) lands treated as Reserved forests,

(iv) lands set apart for the use of the P W. D. or for manufacturing salt, or taking clay for purposes of potters trade etc.,

(v) lands containing Sendhi, Toddy or Gulmoha trees and reserved for Abkari purposes,

(vi) lands set apart for pasturage for cattle, for grass reserves, for any Government purposes or for the benefit of the public An extent equal to at least 10% of the total area under cultivation in a village shall be set apart as grazing lands for cattle,

(vii) Gairan, Bancharai and Kancha lands.

ఇవి assign చేయుటకు వీలులేదు

8 ఒక గ్రామంలో ఎంతభూమి ఉంటే అందులో నూటికి 10 మించకుండా పశువుల మేతకోసం ప్రత్యేకంగా బయలుక్రింద వదిలిపెట్టితీరాలి

In both Andhra and Telangana, only lands which stand classified in the Revenue accounts as "assessed waste" in Andhra and "Kharij Khata" in

Telangana, or "unassessed waste" in Andhra and "Gut" in Telangana are assignable

ఈ రెండూ పర్యాయపదాలు హెచ్చు తగ్గుగా

Lands which are classified otherwise, sush as 'Porambokes' in Andhra or as 'Gairon', 'Bancharai' and 'Kancha' in Telangana can be assigned only after they have been transferred to assessed waste or 'Kharij Khata'

ఇవి assign చేయవచ్చును వాటిని ఎక్కడైనా యివ్వదలచుకుంటే account మార్చాలి ఇక్కడ ఖారిజ్ కాతాక్రింద, ఆంధ్రలో పొరంబోక్ భూమిక్రింద మార్చాలి ఈ రూల్సులో కొంచెం తగూ వచ్చింది తెలంగాణాలో పోరంబోకు శబ్దానికి, ఆంధ్రలో పోరంబోకు శబ్దానికి తేడాఉన్నది దానినిబట్టి ఏమి చేయాలో చూడాలి Fresh lists క్రింద వీటన్నింటిని తయారుచేసి, తరువాత రూల్సుప్రకారం assign చేయవచ్చునని క్రొత్తగా ఉత్తర్వులు వెళ్లాయి

"Pending preparation of revised lists of lands reserved or required to be reserved for purposes, assignments shall be confined only to lands which stand classified as "assessed" or "unassessed wastes" in Andhra and "Kharij Khata" or "Gut" in Telangana. In assigning these lands, the needs of reserving sufficient extents for public purposes shall be borne in mind Eviction should not be effected if the present occupants are landless poor persons till such time as the lists are finally made and the lands concerned fall under one or other categories mentioned above"

4 ఇప్పుడు ఒకరు ఎవరో ఎక్కడో ఉన్నారు ఈ list తయారుచేసేటప్పుడు వారిని నెట్టివేయకుండా వారు ఎక్కడఉన్నా తాత్కాలిక రక్షణ—ఈ రూల్సు finalise అయి lists తయారు అయ్యేవరకు అందరికీ protection యిచ్చారు

ఇక prohibitory order లో రెండు విషయాలు distinction చేయాలి.

"Of the lands included in the Prohibitory Order Book, a distinction shall be made between lands which may not be required immediately for any purpose, such as for village site extension etc, and lands such as burial grounds which it shall always be contrary to Public interest to allow to be brought under the plough A separate list of the former class of lands shall be maintained and such lands may be permitted to be

occupied on an Ek-Sala basis at the discretion of the Tahsildar

6 Lists తయారు అయినవి ఈభూములు ఎలా ఆక్రమించుకోవాలి అనే విషయమును గురించి, ఆంధ్రప్రాంతంలో prior permission అవసరంలేదు. తాశిల్దారు ఉత్తరువు లేకుండా అక్కడకువెళ్ళి నేను ఇక్కడ చేరాను అని (B మెమోలో) వ్రాయించుకోవచ్చును

7 In the Telangana region any person desirous of taking up unoccupied land shall submit a petition to the Tahsildar in writing This application need not be stamped The person so applying shall not enter upon the land without obtaining the previous permission in writing from the Tahsildar's Office

8 తెలంగాణాలో తాశిల్దారుకు వ్రాతపూర్వకమైన దరఖాస్తు పెట్టుకోవాలి వ్రాతపూర్వకమైన ఉత్తరువు వచ్చేవరకు దానిలో చేరుటకు వీలుండదు కావలసిన information ను పట్వారిని యివ్వమన్నారు, పెటిషన్ కూడ వ్రాసిపెట్టమన్నారు తెలంగాణాలో ఉన్నపద్ధతి మొత్తము రాష్ట్రం అంతా అమలుపెట్టుటకు ఇందులో proposal ఉన్నది ఇప్పుడు publish చేసిన రూల్సు ఉన్నవి

Persons Eligible for Occupation or Assignment of Government Lands

ఆంధ్రప్రొవిజన్‌లో

"Only land-less poor persons who directly engaged themselves in cultivation, poor including ex-toddy tappers, backward communities and weavers are eligible for assignment" అని ఉన్నది

తెలంగాణా ప్రొవిజన్

"Landless persons of agricultural and backward classes, as may be notified from time to time, and who have not sufficient means to purchase land either at the ordinary Laoni auctions or otherwise are eligible for assignment."

భూములు వేలము వేసినప్పుడు పాటపాడి కొనుక్కొనే శక్తిసామర్థ్యములు లేనివారికి ఈ భూములు యివ్వవచ్చును

"Where the above classes of persons are not forthcoming, lands may be assigned under the General Laoni Rules to persons who belong to other Communities, whether or not they are land-less poor"

Land-less poor persons, irrespective of the communities to which they may belong" నిర్ణయం

Landless poor కాకపోయినా వారికి భూములు యిచ్చేందుకు ఇక్కడి రూల్సులో అధికారము ఉన్నది అందుచేత యిప్పుడు కొత్తగా చేయవలసినదిలేదు ఎవరికి preference యివ్వాలో తరువాత వస్తుంది

Definition of Landless Poor Persons

"A land-less poor person is one who owns not more than 2½ acres of wet or 5 acres of dry land and is also poor." (Interruption)

ఈ రూల్సు అన్నీ చదివి వినిపిస్తున్నాను

"One acre of wet will be treated as two acres of dry land and irrigable dry land shall be treated as wet land The share of each member of a joint family, as also the enjoyment of the income of the joint family by an applicant will be taken into consideration for deciding whether or not he is a landless poor person"

తెలంగాణాలో—

"The expression 'land-less poor person' has not been defined under the Telangana rules, but it would seem that a land-less poor person is understood to be one who owns land less than a family holding"

ఆంధ్రలో 2½ ఎకరాలని, తెలంగాణాలో ఒక family-holding కంటె తక్కువకలవారు land less poor అని ఉన్నది

Maximum Extent of Land which may be Assigned to a Person

ఒక వ్యక్తికి ఎంత యివ్వాలి ? ఆంధ్రలో—

"The maximum extent of land which may be assigned to a single individual shall be limited to 2½ acres wet or 5 acres dry subject to the proviso tha in computing the area lands owned by the assignee shall be taken into account,so that the lands assigned to him together with what is already owned by him does

not exceed the total extent of $2\frac{1}{2}$ acres wet or 5 acres dry land Variations upto 10% may be allowed wherever necessary "

మొత్తము రెండూ కలిపి $2\frac{1}{2}$ ఎకరాలు మాగాణి, 5 ఎకరాలు మెట్టకు దాటకూడదు 10% variations allow చేస్తారు తెలంగాణాలో

"The Maximum extent to be assigned to a family consisting of five members shall be one family - holding అని ఉన్నది

మళ్ళీ ఈ రూల్సులో మార్చాము

ఆంధ్ర provision, తెలంగాణా provision కలిపి ఒకేవిధంగా చేయాలన్నాము—

"Government considered that a landless poor person should be defined as one who owns not more than one acre wet or five acres of dry land "

ఇక్కడ అదే proposal పెట్టాము గనుక అదే qualification క్రింద పెట్టడం జరిగింది

Terms and Conditions of Assignment

Andhra Provision

(i) The assignment of lands shall be free of market value,

(ii) Lands assigned shall be heritable but not alienable,

(iii) Lands assigned shall be brought under cultivation within three years,

(iv) No land tax shall be collected for the first three years except for the extent, if any, which has already been brought under cultivation Water rate shall, however, be charged if the lands are irrigated with Government water, and

(v) Cultivation should be by the assignee or the members of his family or with hired labour under the supervision of himself or a member of his family."

ఇవ్వడానికి ఇవీ conditions

Telangana Provision

(i) Under the General Laoni Rules, lands are disposed of by auction in favour of the highest bidder or on payment of an up-set price,

(ii) Lands assigned under the Special Laoni Rules are assigned free of market value, but subject to the following conditions —

(a) Lands assigned shall not be alienable,

(b) Lands assigned shall be brought under cultivation within 3 years, and

(c) Land tax shall be payable from the year from which the possession has been given, but the Collector has power to remit the payment for a period not exceeding three years, if deserving

కలెక్టర్‌కు కొన్ని విషయాలలో రెమిషన్ ఇవ్వటానికి అవకాశము ఉన్నది

It was considered that, as in Andhra, lands in Telangana might be assigned only under the Special Laoni Rules free of market value and that the special conditions in force in Andhra might be extended to Telangana also

ఈ రెండు కలిపి extend చేయటానికి యీ రూల్సులో provision ఉన్నది

Owners' fee in respect of Abkari trees on lands assigned

Andhra There is no provision.

Telangana The owners' fees in respect of Abkari trees standing on the land assigned shall be realised by Government only, unless they are specifically alienated to the assignee.

దీని విషయంలో తెలంగాణాలో ఉన్న రూల్సు అంగీకరించటం జరిగింది.

Preference amongst eligible applicants

Andhra Provision Preferential claim shall be recognised in the case of the following categories of persons

(i) Sivoijamadars who have expended a material amount of labour or money in reclaiming or improving the lands,

(ii) Persons who hold trees on the land under the tree tax system, and

(iii) Persons who have been using the water of well in the land for cultivation,

(iv) Preference shall be given to the people of the village where the lands are situated

Telangana Provision Under the Telangana provision, Sivoijamadars were shown preferential treatment.

The Andhra provision was extended throughout the State

Claims of Adjoining Land-Holders

Andhra Provisions Isolated plots of land not exceeding one acre of wet or two acres of dry, contiguous to and necessary for the convenient enjoyment of the lands privately owned by a ryot may be assigned to him on payment of full market value though he may not be land-less poor person.

Telangana Provision Formerly pattadars of adjoining lands were given preference against other applicants

The Andhra provision was extended to Telangana also, the extent of wet land having been reduced to 40 cents wet in conformity with the equation of one acre wet to five acres dry

కొత్తదానిలో 40 సెంట్లకు మించి భూస్వాములకు ఇవ్వకూడదని పెట్టాము

Reservation of Lands in Favour of Certain Communities

In Andhra, certain lands have been reserved for assignment in favour of members belonging to backward communities, while in Telangana certain areas have been reserved for the use of tribal people

The lands thus reserved were ordered to be so reserved and made assignable only to the members of those communities.

Project Affected Lands

Andhra Provision All lands covered by projects of the following categories shall be treated as project affected lands

(a) Projects completed after 15th August 1947,

(b) Projects under execution,

(c) Projects already sanctioned, and

(d) Projects under investigation

For the purpose of these rules a project shall be defined to include

(a) any irrigation or drainage work, the lands under which are liable for betterment levy under the Andhra Irrigation (Levy of Betterment Contribution Act, 1956) and

(b) also any other irrigation or drainage work, in the project estimate of which credit has been taken for the sale proceeds of State lands, although the lands under such work may not be liable for betterment levy

మార్కెట్ వేల్యూ 20 యాన్యువల్ ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో వసూలు చేసి, అటువంటి భూములు కూడ అవసరంలేనివి, ఇవ్వవచ్చునని ఉన్నది వాటి మీద కూడ బెటర్‌మెంట్ కంట్రిబ్యూషన్ పుచ్చుకోబడుతుంది ఇంకో కండిషన్ కూడ ఒకటి ఉంది ప్రాజెక్టు ఎఫెక్టెడ్ లాండ్ యీ మధ్య ఇచ్చేసి, మళ్ళీ ఆ ప్రాజెక్టుకొరకు కావలసిఉన్నట్లయితే, గవర్నమెంటువారు, తిరిగి కాంపెన్‌సేషన్ ఇవ్వకుండా ఎంక్వయిర్ చేసే హక్కు కూడ ఉన్నది తెలంగాణాలో నిజాంసాగర్, దిండికే స్పెషల్ రూల్సు ఉన్నవి మిగిలినవాటికి ఇంకా రూల్సు లేవు

It was agreed at the Conference of the Telangana M.L.As that both the rules will be brought together

Assignment in Favour ef Co-operative Society

Andhra Provision Lands may be assigned to Co-operative Societies provided that the Society is registered

కో-ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ ఉన్నవాటికి మనం ప్రిఫరెన్సు ఇవ్వటానికి నిర్ణయించుకొన్నాము రూల్సులో జాయింట్ ఫార్మింగ్ అని పడింది దానిపక్కన కో-ఆపరేటివ్ అన్న పదం కూడా కలపవలసిఉంటుంది

Preference to such Societies shall be given in the following order

1 Harijans, Scheduled Castes and Backward classes,

2 Poor land - less persons who are bonafide agriculturists,

3 Persons possessing less than one family - holding,

4 Persons requiring land for cattle breeding

పెద్ద బ్లాకులు ఉంటే జాయింట్ ఫార్మింగ్ సొసైటీలకు, చిన్న చిన్న స్థలాలు అయితే ఇప్పుడు నేను చెప్పిన ప్రకారం ఇవ్వటం జరుగుతుంది

Powers of Assigning Authorities

Andhra Provision (1) Tahsildars and Independent Deputy Tahsildars upto 5 acres of dry,

(2) Revenue Divisional Officers upto 2½ acres of wet.

దీనిమీద అప్పీల్స్ వగైరాలన్నీ ఉన్నాయి ఆ వివరాలు గౌరవసభ్యులకు చెప్పనక్కరలేదు. తెలంగాణాలో—

Telangana Provision

Tahsildars Upto 8 acres of dry provided the value together with the trees etc thereon does not exceed Rs 100 after holding a sale of the land either by himself or by the Revenue Inspector If the value exceeds Rs. 100/— but does not exceed Rs 500/— the Tahsildar shall conduct the sale personally. అన్నారు

Assignment of land free of market value to landless persons of agricultural and backward classes may be ordered by the Tahsildar subject to the confirmation by the Collector.

Eviction of Occupiers not Eligible for Assignment

Andhra provision (a) If the occupier is not a landless poor person, he shall be evicted from the entire occupation, and

(b) In case an occupier is a landless poor person, he shall be evicted from such excess extent, if any, over

and above the area under occupation to which he is entitled

Telangana Provision Persons in unauthorised occupation or in occupation of lands in excess of the area to which they are eligible for assignment shall be liable to be evicted

The provisions in both the cases are similar The Andhra provision is being adopted throughout the State

ఇవి దీనిలో ఉన్నటువంటి ప్రధానమైన విషయాలు నేను మొట్టమొదట మనవిచేసినట్లు చాల మంది మిత్రుల సలహాలు కోరుతున్నాను ఇప్పుడు సిద్ధాంతాలనుగురించి చర్చించవలసిన ఆవశ్యకతలేదు ఈసమస్యను 1959 సంవత్సరం ఆఖరులోపుగా పూర్తిచేయవలెనని నా ఉద్దేశము "ఎంత భూమి ఉన్నది? ఎక్కడ ఇవ్వడానికి వీలుంది? ఎంతభూమి రిజర్వు చేసుకోవాలి?" ఇవన్నీ త్వరలో తేల్చుకోవాలనే ఉద్దేశంతో ఉన్నాను. ఈభూములకు పట్టాలు ఇచ్చివేస్తే ఇక యీ క్వశ్చన్ వదలిపోతుంది లేకపోతే రోజూ ఎన్నో పిటీషన్స్ వస్తూవుంటాయి తెలంగాణాలో దరఖాస్తులు పెట్టేవారు చాలా మంచివారు ధరఖాస్తుతోపాటు మూడురూపాయల స్టాంప్స్‌కూడ అంటిస్తారు ఆవిధంగా అంటించవలసిన రూలులేదు అంతేగాక, ఒక వకీలునుగూడ తీసుకువచ్చి. ఆయనకు వకాల్తానామాకు మూడురూపాయల స్టాంప్స్ అంటిస్తారు ఈరిప్రజెంటేషన్‌వల్ల గవర్నమెంటుకు ఆరు రూపాయలు వస్తున్నాయన్నమాట. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే యీసమస్య తొందరగా తేలిపోవాలి దురదృష్టవశాత్తు వీటిగురించిన లెక్కలు సమగ్రంగాలేవు జులై నుండి యీవిషయంలో పనిచేస్తున్నారు దీనిని ఎలా వినియోగించుకోవాలనే విషయంగురించి కొన్ని నిబంధనలు ఉన్నవి వాటిని ఇంకా ఎలాచేస్తే బాగుంటుందో, సభ్యులు సూచైన సలహాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను చర్చలలోకి దిగవద్దని అందరిని కోరుతున్నాను ఈచర్చలు పూర్తిఅవగానే దీనిపై తుదినిర్ణయాలు ప్రభుత్వం తీసుకొంటుంది 1959 వ సంవత్సరాన్ని ఎసైన్‌మెంట్ఇయర్ అని పేరుపెట్టుకొని (ఆ సంవత్సరంలో ఇంకా ఎన్ని జరిగినప్పటికీ, లాండ్ సీలింగ్ వగైరా) డిశంబరు 31, 1959 నాటికి మనకు దైవంయిచ్చిన బలంతోటి గౌరవసభ్యుల ఆశీర్వచన బలంతోటి, సహాయసహాకారాలతోటి, యీసమస్యను పూర్తిచేయాలనే ఉద్దేశం ఉన్నది ఈయొక్క ప్రభుత్వ సంకల్పాన్ని ఎలా బలం చేకూర్చి ఎలా కార్యాచరణలో పెట్టాలో సభ్యులు సలహాలు, సూచనలు చెప్పవలసిందిగా కోరుతూ, మిగిలిన చర్చకు అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను

శ్రీ పి నరసింగరావు (హుజూరాబాద్-జనరల్) అధ్యక్షా, లావునీ భూముల గురించి, బంజరు భూముల గురించి assignment విషయంలో అసెంబ్లీలో ప్రశ్నలు వస్తూండడం, "అన్ని రూల్సును క్రోడీకరించి ఉత్తమమైన రూల్సును ప్రవేశపెడతాము" అని మంత్రిగారు సమాధానాలు చెబుతూండడం జరుగుతున్నది ఇప్పుడు ఆరూల్సు ప్రవేశపెట్టడం జరిగింది తెలంగాణాకు సంబంధించినంతవరకు గత అయిదారు సంవత్సరాలనుంచి నెలకు ఒకవిధమైన రూలు రెవిన్యూబోర్డునుంచి రావడం జరుగుతున్నది అంతేకాకుండా నాలుగు సంవత్సరాల క్రితం ప్రతిరెవిన్యూసర్కిల్ కు non-officials తో ఒకలావునీ కమిటీ వేయడంకూడ జరిగింది ఆకమిటీలలో కేవలం రూలింగ్ పార్టీకి సంబంధించిన వ్యక్తులనే వెయడం జరిగింది ఈవిషయంలో ఏమీ interest లేనివారిని కమిటీలలో వేయడంవల్ల నూటికి 90 పాళ్ళు ఆకమిటీలు సక్రమంగా పనిచేయలేదు తహశీల్దారు పర్మిషన్ లేనిదే ఎవ్వరూకూడా occupy చేయకూడదని మంత్రిగారు చెబుతున్నారు తెలంగాణాలో Police action జరిగిన తరువాత అంతకు ముందునుంచికూడ స్వరాజ్యం రావడంతోటే యీ భూములన్నీ పంపకాను చేయడం జరుగుతుందని ప్రచార రూపకంగా చెబుతూండేవారు ఇతర భూములన్నీ పంపకంచేయటం జరుగుతుందనీ, జమీందారీలు రద్దు అవుతాయనీ ఆ కాలంలో ప్రచారం బాహాటంగా సాగింది దానిమీద భూములుపట్టామీద లభించకపోయినా బంజరుభూములు, ఖారీజ్ ఖాతాలు, గట్ నంబరు భూములు, ఎవరికిసాధ్యమైతే వారు అనేకచోట్ల సేద్యానికి తీసుకువచ్చారు ప్రభుత్వం frame చేసిన రూల్సులో అధికారుల అనుమతితో భూములను occupy చేయాలనేషరతు అప్పుడులేదు Occupy చేసుకున్నవారు 3, 4, 5 సంవత్సరాలు సాగుచేసుకుంటూ, పన్ను చెల్లిస్తుండేవారు ఆ తరువాత occupy చేసినవారు land-less poor అయితే, ఆ భూమి family-holding కంటే తక్కువ వుండే వారికి ఆభూమిపట్టామీద ఇవ్వవచ్చుననే నిర్ణయం జరిగింది రెవిన్యూబోర్డు నుంచి ప్రతినెలా—ఏవిధంగా నిర్ణయాలు జరిగితే ఆవిధంగా —circulars జారీ చేశారు ఇదివరకు issue అయిన circulars అన్నింటినీ సమన్వయపరచేవిధంగా circular No 14 ను issue చేశారు

ఆ 14 వ నంబరు సర్క్యులర్ ప్రకారంకూడ assignments జరుగలేదు Density of Population తక్కువగాఉన్న అడవి ప్రాంతాలలోనూ, నర్సంపేట మొదలైన తాలూకాలలోనూ Deputy Collector Cadre లో ఒక Special Officer ను appoint చేయడానికి ప్రత్యేకంగా amendment తేవడానికి కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది అట్లా Special Officersను appoint చేసినచోట కొంత వరకు పనిజరిగింది ఆ సందర్భంలో గ్రామాలలో ఖారీజుఖాతా, పోరం

బోకు మొదలైన భూములు ఎంతెంత ఉన్నాయో statements ను furnish చేయవలసినదిగా పటేల్, పట్వారీలను ప్రభుత్వం అడిగింది అపైన, పటేల్, పట్వారీలు తమ తెలివితేటల నుపయోగించి పనికివచ్చే భూములు పనికిరావని, పనికిరాని భూములను పనికివస్తాయని వ్రాయడం జరిగింది పెద్ద పెద్ద భూస్వాముల స్వాధీనంలో ఉన్న భూములు ఉపయోగపడే భూములు కావనికూడ చూపించడం జరిగింది దీనివల్ల పేదవారికి ఖారీజుఖాతా, పోరంబోకు భూములను ఇవ్వాలనే ప్రభుత్వ ఉద్దేశం నెరవేరకుండా పోయింది కొన్ని లావునీ కమిటీలు రద్దు అయినప్పుడు కొన్ని వేల అప్లికేషన్సు తహసీల్దారు ఆఫీసులో pending లో ఉన్నాయి నాకు తెలిసినంతవరకు హుజూరాబాద్ తాలూకాలో గత 5, 6 సంవత్సరాలనుంచీ 4, 5 వేల applications pendingలో ఉన్నాయి లావునీ కమిటీలలోనివారు రూలింగ్ పార్టీకి సంబంధించినవారు కాబట్టి actual గా possession లో ఉన్న వారిని recommend చేయకుండా వారికి అనుకూలురైన వారికి recommend చేయడం జరిగింది అందువల్ల possession లో ఉన్నవారికి భూమి రాకుండా పోయింది. ఈవిధంగా కార్యక్రమం కుంటువడుతూ వచ్చింది. వారు రికమండు చేసినవారికికూడ భూమి దొరకకుండా పోయింది. మంత్రిగారు ఇప్పుడు పరిశీలించినట్లయితే తెలంగాణాలో ప్రతి ఊరికి ఒకటి, రెండు ఎకరాలభూమి అయినా దొరుకుతుందా, లేదా అనే సందేహం వస్తుంది పోరంబోకు భూముల గురించి ఆలోచిస్తామని మంత్రిగారు ఇప్పుడే చెప్పారు వారు ఇచ్చిన లెక్కలనుబట్టిచూస్తే 15 లక్షల ఎకరాల పోరంబోకు భూమి ఉన్నది ఖారీజుఖాతా భూమిమాత్రమే 3 లక్షల 87 వేల ఎకరాలు ఉన్నది గైరాను భూమి 6 లక్షల 34 వేల ఎకరాలున్నది గట్ నంబరుభూమి 6 వేల ఎకరాలు మాత్రమే ఉన్నది గట్ నంబరు భూములన్నీకూడ అడవులున్న ప్రాంతాలలోనే ఉన్నాయి. గట్ నంబరు భూములు వందల వేల సంఖ్యలో ఉంటున్నాయి తెలంగాణాలో పోరంబోకుభూమి ఎక్కువ ఉన్నది Settlement జరిగినసందర్భంలో రైతులు విడిచిపెట్టిన, సేద్యానికి అర్హత లేని భూములను పోరంబోకులక్రింద చేర్చడం జరిగింది ఆంధ్రలోఉండే పోరంబోకు భూములకు తెలంగాణాలో ఉండే పోరంబోకు భూములకుగల తేడాను మంత్రిగారు గమనించి వీటిని prohibitory list నుంచి తొలగించాలని కోరుతున్నాను సేద్యానికి అనుకూలంగా లేవని వదలిన భూములను పేదవారు కష్టపడి, ఖండలు కట్టి, మట్టికుప్పలువేసి, బావులు త్రవ్వి ..ఎంతో శ్రమపడి సేద్యానికి తెచ్చుకొన్నారు. చాలా డబ్బుకూడ ఖర్చు చేశారు Prohibitory list ను revise చేయనంతవరకూ ప్రభుత్వ ఉద్దేశం పూర్తికాదని మనవిచేస్తున్నాను తెలంగాణాలో బంచరాయి 10% ఉండాలని మరొక condition పెట్టినారు తెలంగాణాలోని కొన్ని గ్రామాలలో బంచరాయి భూమి అనేది లేనేలేదు బంచ

రాయి 10% ఉంటేనే పోరంబోకు అయినా, ఖారీజుఖాతా అయినా పట్టామీద ఇస్తాము అన్నట్లయితే తెలంగాణాలోగుంటెడుభూమికూడ పట్టామీదరావడానికి అవకాశం ఉండదు పోరంబోకు, ఖారీజుఖాతా, బంచరాయి భూములుకూడ కొన్నిచోట్ల తరిభూములవుతున్నాయి ఒక చెరువుచుట్టూ ఉండే కొన్ని పట్టా భూములమధ్య 2, 3 ఎకరాల బంచరాయి ఉంటుంది చుట్టూ పట్టాభూములు ఉంటాయి అయినా 10% కంటె తక్కువ వున్నది కాబట్టి పట్టామీద ఇవ్వడానికి వీలులేదు అంటే పేదప్రజలకు న్యాయం కలుగదు అది పొలాలమధ్యన ఉన్నది కాబట్టి బంచరాయిగానూ ఉపయోగపడదు, ఇటు పట్టామీద ఇవ్వబడడమూ లేదు సర్క్యులర్ నంబరు 14 లో బంచరాయి భూమి అయినా 4, 5 సంవత్స రాలనుంచి సేద్యం చేస్తుంటే, తరిభూమిగా ఉపయోగపడుతుంటే, 10% కంటె తక్కువ ఉన్నప్పటికీ కూడ ఆ బంచరాయిభూమిని పట్టామీద ఇవ్వాలని ఉన్నది ఈ విషయాన్ని కూడ ఇప్పుడు తెచ్చిన రూల్సులో చేర్చాలని మంత్రిగారిని కోరుతున్నాను

తెలంగాణాలో నద్దిమింజుములె క్రింద వాగులు, వంతెనలు ఉండేచోట్ల కూడ చాలమంది సేద్యం చేస్తున్నారు వరదలు లేనప్పుడు ఆ భూములను సేద్యం చేసుకొనే అవకాశం ఉన్నది దానినిగురించి యీసర్క్యులర్ మొత్తంలో ఎక్కడా చెప్పబడలేదు వాగులకు పూర్తిగా కట్టలుకట్టకుండా నద్దిమింజములె క్రింద సేద్యంచేసుకోడానికి వీలున్న భూములను పట్టాలమీద ఇచ్చే అవకాశం ఇందులో కలిగించాలని మంత్రిగారిని కోరుతున్నాను నద్దిమింజుములెలో చాలాచోట్ల wet cultivation చేస్తున్నారు కాని, పట్టాలు ఇవ్వబడడం లేదు ఇంతకుముందు పాత రూల్సుప్రకారం కొన్ని పట్టాలు ఇవ్వడం జరిగింది నద్ది మింజుములె prohibitory list లో లేకపోయినప్పటికీ పట్టామీద ఇవ్వవచ్చుననే రూలు ఎక్కడా లేదు దానినికూడ పట్టామీద ఇవ్వడానికి అవకాశం కల్పించా లని కోరుతున్నాను Communal purposes కొరకనీ, యింకను యితర purposes కొరకనీ కొన్ని reservations యిచ్చారు దీనివలన గ్రామాలలో కొంతభూమి దుర్వినియోగం కావడానికి అవకాశముంది పటేల్ పట్వారీలు గాని, లేక యితర గ్రామోద్యోగులు ఏదో ఒకసాకుతో... .

శ్రీ కె వెంకటరావు రిజర్వేషన్ అవసరమా, అనవసరమా ?

శ్రీ పి నరసింగరావు రిజర్వేషన్ అవసరమనే నేనంటాను అయితే ఎటువంటి భూములు రిజర్వు చేయవచ్చు ? పాఠశాలలకొరకు రిజర్వేషను చేయాలి అన్నారు గ్రామానికి ఆనుకొని సమీపంగా వుండేభూములు పాఠ శాలలకొరకు రిజర్వుచేస్తే దానివలన ఉపయోగముంటుంది కాని దానిపేరుతో పొలాలమధ్యను, ఖారిజ్ ఖాతా, పోరంబోకులలో రిజర్వుచేస్తే అందులో అర్థం

వుండదు ఇందుకు రూల్సును సవరించిగాని, డిపార్టుమెంటుద్వారా instructions యిప్పించిగాని యీ విధంగా జరుగకుండా చేయవచ్చును "ఈ సర్క్యులర్సు issue అయిన తరువాత list తయారయేంతవరకు ఎవరినీ evict చేయవద్దని చెప్పాము" అని మంత్రిగారు చెప్పారు కాని యిప్పుడు గ్రామాలలో జరుగుతున్నదేమంటే - ఈ సర్క్యులరు issue కావడంతో యిదివరకటి పట్టా కార్యాయిలన్నింటిని అపివేశారు అంతేగాకుండా ఖారిజ్ ఖాతా, పోరంబోకు భూములలో సేద్యం చేసుకుంటున్న వారందరికీ నోటీసులు యిచ్చి, ఆ భూముల నుండి బేదఖలుచేయడం జరుగుతున్నది వాళ్ల పంటలను confiscate చేయడం వంటి లేనిపోని అల్లర్లు యీనాడు గ్రామాల్లో జరుగుతున్నాయి ఈ lists తయారుచేసేపనిని యింకా చాలాచోట్ల ప్రారంభించలేదు ఈమధ్య మా తాలూకా తహసిల్దారును నేనీవిషయమై అడిగితే "ఇంకా మేము పనిప్రారంభించలేదు సర్క్యులర్ ప్రకారం ముందు అందరికీ నోటీసులుయిచ్చి, ఆ తరువాత గ్రామంవారీగా lists తయారు చేస్తాము" అని చెప్పారు ఈ విధంగా నోటీసులు యిచ్చి కొన్ని వందల ఎకరాలలో సేద్యం చేయనీయకుండా ఆపివేశారు ఇది food production కు చాలా దెబ్బ అని మనవిజేస్తున్నాను వెంటనే తహసిల్దార్లు lists తయారుజేసే పని పూర్తిచేయవలిసిందిగా ఉత్తర్వు జారీచేయవలసినదిగా కోరుతున్నాను

తరువాత assignment కు సంబంధించిన అధికారం తహసిల్దారుకు యివ్వడం జరిగింది 5 ఎకరాల dry land వరకు తహసిల్దారు యివ్వవచ్చు, ఒకఎకరం wet land వరకు డెప్యూటీకలెక్టరు యివ్వవచ్చు అంటే ఒక ఎకరం wet land 5 ఎకరాల dry land కు సమానంగా గుర్తించరని అర్థం జేసుకోవలసి వస్తుంది డెప్యూటీకలెక్టరు అధికారంకూడ తహసిల్దారుకే యిస్తే బాగుంటుంది అనుకుంటున్నాను డెప్యూటీకలెక్టరుకు ఈ అధికారం వుండడం వలన పని త్వరగా పూర్తిఅవడానికి అవకాశముండదు తహసిల్దారు statements తయారుచేయడం, వాటిని డెప్యూటీకలెక్టరు పంపడం, వాటిని ఆఫీసువాళ్ళు ఒక్కొక్కసారి object చేసి return చేయడం జరుగుతుంది ఇంత ఆలస్యం జరుగకుండుటకుగాను తహసిల్దారుకే ఆ అధికారంకూడ యిస్తే బాగుంటుందని మనవి జేస్తున్నాను

గత హైదరాబాదు ప్రభుత్వం లావునీ కమిటీలనువేసి భూములకు సంబంధించిన కొన్ని సమస్యలు పరిష్కారం చేశారు అదేవిధంగా non-officials తోను, M. L A's తోను కూడిన కమిటీలను పర్పాటుచేసి యీ list తయారుచేయడానికి నియోగిస్తే పని శీఘ్రంగా అయిపోతుంది లావునీ కమిటీలు యిదివరకు చాలబాగా పనిచేశాయి

శ్రీ కె వెంకటరావు లావుని అంటే ఎమిటి?

శ్రీ పి నరసింగరావు waste lands ను లావుని భూములు అంటారు

శ్రీ కె వెంకటరావు హిందీభాషలో ఆమాట లేదే!

శ్రీ పి నరసింగరావు ఉర్దూమాట

శ్రీ కె ఎల్ నరసింహారావు (ఎల్లందు-జనరల్) అరబిక్

శ్రీ కె వెంకటరావు మరాఠీ భాషలోది అని విన్నాను

శ్రీ పి నరసింగరావు ముఖ్యంగా Block areas లోని ప్రతి రెవిన్యూ సర్కిల్‌కు యిద్దరు, ముగ్గురితోకూడిన ఒక Sub-Committee ని ఏర్పాటుచేసి land assignment కార్యక్రమానికి వినియోగిస్తే పని చాలాచురుగ్గా సాగుతుంది దాంట్లో అన్యాయం జరగడానికికూడా అవకాశం వుండదు ఆయా నియోజకవర్గాల M L A s కు కూడ ఆ Sub Committee లో ప్రాతినిధ్యం వుంటే బాగుంటుంది ఈసూచనను మంత్రిగారు దృష్టియందుంచుకుంటారని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ వి కూర్మయ్య (గుడివాడ - రిజర్వుడు) అధ్యక్షా, ఈరోజున assignment policy గురించి చర్చ జరుగుచున్నది ప్రభుత్వం యింతకుముందు assignment కు సంబంధించి అనేక G O లు pass చేయడం జరిగింది 1948 వ సంవత్సరంలో మద్రాసు ప్రభుత్వంలో మంత్రివర్గమంతాకూర్చొని తుణ్ణంగా ఆలోచించి, assignment policy కి సంబంధించి ఒక G O pass చేశారు అయితే దానిని అమల్లోకి తీసుకొచ్చి తగిన action ఎందుకు తీసుకోలేదని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను 1948 ॥సం॥ నుండి యీ పది సంవత్సరాలలోను 1½సంవత్సరం మాత్రం చంద్రమౌళిగారు రెవిన్యూ మంత్రిగా వున్నారు తక్కిన కాలమంతా శ్రీ కళా వెంకట్రావుగారే రెవిన్యూమంత్రిగావున్నారు

శ్రీ కె. వెంకటరావు అధ్యక్షా, వారు చేసిన Statement న్యాయమైనది కాదు 1947 నుండి 49 జనవరి వరకు నేను మంత్రి వర్గంలో వున్నాను తరువాత కూర్మయ్యగారు వున్నారు నేను ఢిల్లీ వెళ్ళిపోయాను తరువాత ఎలక్షన్సులో ఓడిపోయాను మళ్ళీ 1955లో planning మంత్రిని, అయ్యాను ఇక్కడకువచ్చినతరువాత మొదట్లో Finance Ministerను అయ్యాను ఈమధ్య రెండు సంవత్సరాలనుండే నేను రెవిన్యూ మంత్రిని

శ్రీ వి. కూర్మయ్య ఒక term తప్ప అన్నానునేను (Interruption) వారు సగం period మాత్రమే అంటున్నారు. దీనిలో dispute ఏమీలేదు. పూర్వం

జస్టిస్‌పార్టీవారు వున్నప్పటినుండి ఈ భూములన్నీ ఏవిధంగా assign చేయాలి, హరిజనులు, యితరకులాలవారికి ఏవిధంగా reserve చేయాలనే సమస్యలు వున్నవి అయితే కొన్ని భూములను మాత్రం రిజర్వుచేసి ఉంచారు రిజర్వు చేసిన భూముల్లోకూడా ఏ 45% తప్ప తక్కినవన్నీ assign చేయకుండా అదే విధంగా వున్నవి పూర్వంనుండివున్న G O లన్నీ సమగ్రపరచి, తెలంగాణాలో వున్న G O లను సమగ్రపరచి land assignment కు సంబంధించి ఒక policyని తయారుచేసి, చర్చించేందుకు శాసనసభ ముందుకు తీసుకొని వచ్చినందుకు మంత్రిగారికి నా అభినందనలు తెలుపుతున్నాను. 1959 డిసెంబరు లోపల ఈ assignment కార్యక్రమం పూర్తిచేస్తామని మంత్రిగారు చెప్పారు ఆ విధంగా వారుచేస్తే మంత్రిగారిపేరు చరిత్రలో నిలిచిపోతుందని మనవి జేస్తున్నాను అది దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని సాగించాలని మంత్రి గారికి తెలియజేస్తున్నాను

దాదాపుగా యింకా assign కావలసిన భూమి 12 లక్షల ఎకరాలున్నట్లు చెప్పారు ఇది డిసెంబరు 1959 లోపల పూర్తిఅయితే landless poor కు సహాయంచేసినవారవుతారు. అందువలన ఆర్థికంగా అటునుండి ఏ విధమైన వత్తిడీ రాకుండే అవకాశముంది ఈ భూములు యిచ్చే కార్యక్రమానికి స్థానికంగా వుండే కరణం, మునసబులు వ్యతిరేకంగా వుండడంవలన గత 20, 30 సంవత్సరాలనుండి బీదలకు యీ భూములు అందకుండా పోయినవి ప్రభుత్వం సదుద్దేశంతోనే G O లను pass చేస్తూ వచ్చింది కాని అది ఆచరణలోకి రావడంలేదు నాకు తెలుసు ఒక్కొక్కచోట ప్రభుత్వానికి తెలియకుండా కొంతమంది కరణాలు, మునసబులు భాగం తీసుకొని, 30 ఎకరాల వరకు సాగు చేస్తున్నారు కరణము, రెవిన్యూ ఇనస్పెక్టరు ఏకం అయితే యింక ప్రభుత్వానికి ఏ విషయమూ తెలియదు ఈ చిక్కులన్నీ ఒక్కసారి తీసివేయడం కూడా సాధ్యంకాదు

ప్రస్తుతపు G O లో village sites అని పేరుపెట్టారు. ఈ విషయంలో మనం కొంత లోతుకు వెళ్ళి ఆలోచించవలసి వున్నది

వాస్తవంగా village sites అవసరమే Socialistic pattern of Society, Welfare State యొక్క సిద్ధాంతాన్ని దృష్టియందుంచుకొని అందరికీ యిళ్ల స్థలాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది ఈ విషయంలో ఇళ్లు లేని వారందరికీ స్థలాలు దొరికేట్లు చూడాలి. ఒక్క హరిజనులే కాదు మాదిగ, మాల, శాపన వాళ్ళలో ఎవరికి స్థలాలు లేకపోయినా— వారందరికీ అవకాశం కల్పించాలని కోరుతున్నాను

అందుచేత ఆ గ్రామాలలో ఉన్నవారందర్నీ అక్కడి reserved స్థలాలలో నుంచి ఒక్కొక్కరికి కనీసం అయిదు సెంట్ల భూమిని ఇచ్చిన తరువాతనే మిగిలిన భూమిని communal comforts కు ఉంచాలని మంత్రిగారికి సలహా ఇస్తున్నాను ఈ G O లో కర్నూలులో ఉండగా 2½ ఎకరాలని, మద్రాసులో ఉండగా అయిదు ఎకరాలని అన్నారు ఇక్కడ దాదాపు ఒక కుటుంబ కమతమని పూర్వం G O ఉన్నట్లుగా చెప్పారు ఇప్పుడు మంత్రిగారు తీసుకొని వచ్చిన ఒక ఎకరా ఉద్యమం చాలా మంచిదేనని భావిస్తున్నాను దీనివల్ల ఎక్కువమంది బాగుపడుతారు ఇదివరకు ఉన్న విధంగా 2½ ఎకరాలు కుటుంబ కమతములనే భావంకూడా మంచిదే ఈ సందర్భంలో ఒక్క విషయంమాత్రం తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరాదలచాను ఒక ఎకరా wet land 2½ ఎకారాల Dry land అనేది future assignment గా పెడితే బాగుంటుందని నేను సూచిస్తున్నాను ఎంతో కాలంనుంచి కష్టపడి సాగుచేసుకుంటూ "శివాయి జమా" హక్కులున్నవారికి ఒక్కొక్కరికి 2½ ఎకరాలు ఇచ్చినచో ఎవరికీ అభ్యంతరం ఉండదు Social Justice అనే పేరుతో ప్రభుత్వం ఈనాడు తలపెట్టిన భూ సంస్కరణలకు కూడా ఇది అనుగుణంగానే ఉంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలని నా సలహా

సహకార వ్యవసాయ క్షేత్రాల విషయంలో కొన్ని షరతులు పెట్టారు వీటిలోచేరి వ్యవసాయం చేసేవారికి మాత్రమే భూములు ఉండాలనడం సబబే ఈ విషయంలో నేను ఒక సలహా యిస్తున్నాను Co-operative farmining అనేది landless labour ఏవిధంగా చేసుకోగలరు ? ఈ పద్ధతిక్రింద ఏ రెండు నాలుగువందల ఎకరాల భూమినో ఇస్తే వారికి ఎడ్లు, నాగళ్ళు కావాలి వీటన్నిటికి వారికి డబ్బు ఎక్కడనుంచి వస్తుంది ? ప్రభుత్వం ప్రతి సంవత్సరం అనేక విషయాలలో కోట్లకొలది రూపాయలు ఖర్చు చేస్తోంది Co operative farming ను పెట్టినిజంగా అమలుజరుపదలచుకొంటే, ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెటులో 2-3 కోట్ల రూపాయలు దీనికోసం కేటాయించాలి వారికి కావలసిన వస్తు, ధనసహాయాలు ప్రభుత్వం చేసి, వారు మెల్లిగా తీర్చుకోవడానికి అవకాశం ఇవ్వాలి వడ్డీ తీసుకొని గాని, లేక తీసుకోకుండా గాని ప్రభుత్వం ఈ సహాయం చేయాలని తమద్వారా తెలియచేస్తున్నాను

"Ten percent pasture lands to be reserved for cattle grazing" అనే విషయం తీసుకొందాము బహుశా ఈ విధానం తెలంగాణాలోనే ఉన్న దనుకొంటాను ఈ విషయంలో నేను ప్రభుత్వానికి ఒక సలహా ఇవ్వదలచాను దేశంలో కష్టపడి పనిచేస్తున్న వారికి తిండిలేదు భూములున్నవారి పరిస్థితి అన్నివిధాలా బాగుంది దేశంలో మనుష్యులకు తిండిలేకుండా ఉంటే పశువుల

కొరకు 10% land ఎందుకు reserve చేయాలని అడుగుతున్నాను పశువులకు అవసరం లేదా? అని చాలామంది రైతులు అడగవచ్చు పెద్దపెద్ద భూస్వాములు తమ భూములలోనుండి 10% భూమిని కేటాయించాలని చెబుతున్నాను ఆంధ్రలో పూర్వం ప్రతి గ్రామంలోను 10-20 ఎకరాల pasture land ఉండేది కాని ఇప్పుడు లేదు

శ్రీ కె వెంకటరావు ఇక్కడ భూస్వాముల ప్రశ్న లేదు మేకలు, గొర్రెలకోసమని చెబుతున్నాను

శ్రీ వి కూర్మయ్య మనుష్యులకు తినడానికి తిండిలేదు వారికి ఇవ్వడానికి ఒక్క ఎకరం భూమికూడా లేనప్పుడు, మేకలకు, పశువులకు ఎందుకు reserve చేయాలి? గొల్లలకు మేకలు, గొర్రెలు తండాలు తండాలుగా ఉంటాయి వీటి మేతకు కావలిస్తే అడవులలో కొంతభూమి reserve చేయండి అంతేకాని సాగుకు పనికివచ్చే భూములను ఈవిధంగా reserve చేయడం చాలా అన్యాయం భూములున్నవారికే ఇంకా సౌకర్యాలు కలిగించడానికి ఈ విధంగా చేస్తున్నారని చెప్పకతప్పదు మనుష్యులకు తిండిలేనప్పుడు మేకలకు, కుక్కలకు, పందులకు ఇంతో అంతో మాంసం వేసి నాలుగు రూపాయలు ఖర్చుపెట్టాలనడంలో అర్థం ఏమీ లేదు ఈవిధంగా చేయడానికి socialistic or welfare state లో తావులేదని మనవిచేస్తున్నాను ఈ భూములకు సంబంధించిన లెక్కలు సమగ్రంగా లేనట్లు, వాటిని సక్రమంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రిగారు చెప్పారు అందుకు వారిని అభినందిస్తున్నాను 31-12-1959 లోపల, నిజంగా ఈ భూముల లెక్కలన్నిటిని సమగ్రంగా చేయిస్తే కళా వెంకట్రావుగారియొక్క statue ప్రతిగ్రామంలోను నేను పెట్టిస్తాను ఆ విధంగా వారు ఈ పని చేయలేరని నేను ఛాలంజీ చేస్తున్నాను వారికి చెయ్యాలని ఉన్నా గ్రామాలలోని మున్సబు, కరణాలు, రైతులు ఈపనిని సాగనివ్వరు ఆ విధంగా చేయనిస్తే దేశం బాగుపడుతుంది ముఖ్యంగా కాంగ్రెస్ కూడా బలపడుతుందని చెబుతున్నాను

చెరువుల విషయం చెప్పారు వాటికి మనం reserve చేయవలసిందే Prohibitory books లో ఎక్కించవలసిందే అవి ఎటువంటి చెరువులై ఉండాలి అన్నవిషయంలో ప్రభుత్వం చాలా liberal interpretation చేయాలని కోరుతున్నాను దేశంలో చెరువులు చాలా లక్షలున్నాయి మా delta area లో చాలా చెరువులున్నాయి. కాని కాలువలు, చెరువులు త్రవ్వించిన తరువాత అవి నిరుపయోగమై పోయాయి వాటిని abandon చేసి అక్కడక్కడ రాజకీయ బాధితులకుకూడా ఇచ్చారు పశ్చిమగోదావరి జిల్లాలో పదిహేను చెరు

వులుఉన్నగ్రామాలుకూడా ఉన్నాయి ఈవిషయం మంత్రిగారికికూడ తెలుసు వీటిలో పశువులనీళ్ళకు, మనుష్యులకు మంచినీటికి ఒక్కొక్కచెరువును, irrigation కు ఉపయోగమైన చెరువులను ఉంచండి ఏవిధమైన ఉపయోగంలేని చెరువులక్రింద వందలకొలది ఎకరాలు ఉండటం ఎంతమాత్రం న్యాయంకాదు వీటన్నిటిని వ్యవసాయంలోకి తీసుకొనిరావాలని కోరుతున్నాను పశ్చిమ గోదావరిజిల్లాలోని కొవ్వలి, దెందులూరు, చాటపఱ్ఱుగ్రామాలలో 150 ఎకరాల extent ఉన్నచెరువులు ఉన్నాయి వాటిలో ఏ 20 ఎకరాలలోనో నీరు ఉంటుంది మిగిలినచెరువుంతా foreshore గానే ఉంటుంది వీటిని, abandon చేసిన చెరువులను దృష్టిలోఉంచుకొని సాగులోకి తీసుకొని రావలసిందని కోరుతున్నాను వీటిని పంచునప్పుడు హరిజనులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని మంత్రిగారు చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను ఈ భూముల పంపిణీ కార్యక్రమాన్ని 31-12-1959 లోపల అమలు జరిపి తీరాలని అందుకు మేమందరం సహకరిస్తామని చెబుతున్నాను

శ్రీ పి మహేంద్రనాథ్ (నాగర్ కర్నూలు - రిజర్వుడు) అధ్యక్షా! గౌరవనీయులైన రెవిన్యూమంత్రిగారు మన ఎదుట నూతన లావునీ విధానాన్ని ప్రవేశపెట్టారు ఆ సందర్భంలో కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను ఈ క్రొత్త విధానమును అమలుకు తేవడంతోపాటు, తెలంగాణాలో అమలులోవున్న రెవిన్యూ చట్టములో 172 సెక్షన్‌ను పురస్కరించుకొని, ఈ ప్రాంతంలో, యింతవరకు అమలులోఉన్న జి ఓ లు అన్నిటిని రద్దు చేస్తున్నామనికూడ మంత్రిగారు చెప్పారు ఈ విధానము చూచినట్లయితే చాల పక్షపాతముగా కనబడుతోంది ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండింటిలో ఒకే జి ఓ లు ఒకే పద్ధతి అమలుకు తేవాలనేది ప్రభుత్వ ఉద్దేశమయినట్లయితే మొదట రెండు ప్రాంతాలలోఉన్న జి ఓ లను, పద్ధతులను రద్దుపరచి క్రొత్తపద్ధతి ఆంధ్రప్రదేశ్‌లో అమలుపరచడం మంచిది కాని ఈరోజున అలా జరగడంలేదు పూర్వపు తెలంగాణా ప్రభుత్వం, ఇక్కడి ప్రజల అవసరాలను గమనించి, తదనుగుణంగా ఈ జి ఓ లను తయారుచేస్తే వాటిని రద్దుపరచి, ఆంధ్ర చట్టాలు, జి ఓ లు యథాతథంగా ఉంచడం శోచనీయము. అంతేగాక ఈ కొత్త లావుని జి ఓ తో యివ్వదగిన భూముల జాబితాలో గైరాను, పోరంబోకు భూములను చేర్చలేదు అలా చేర్చకపోవడం మంచి పద్ధతికాదు ఈ సందర్భంలో వెనుకటి హైదరాబాదు ప్రభుత్వం 14 నెంబరు జి ఓ ను జారీచేసినది దానిలో పోరంబోకు, ఖారీజుఖాతా, గైరాన్ భూములను కూడ పట్టాలు యివ్వవచ్చునని వివరంగా చెప్పబడ్డది కాని ఈ క్రొత్త పద్ధతిలో గట్టు ఖారాజ్‌ఖాతా భూములకు మాత్రమే పట్టా యివ్వ

వచ్చునని, గైరాన్, పోరంబోకు భూములకు యివ్వకూడదని వివరించడం జరిగినది ఈ పద్ధతి సరియైనదికాదు ఈరోజున ఒక్కొక్క జిల్లాలో లక్షలకొలది ఎకరాల భూమిని హరిజనులు, తదితర వెనుకబడిన జాతులవారు భూములులేని రైతులు సాగుచేస్తున్నారు వెనుకటి నైజాము ప్రభుత్వ కాలంనుంచే ఈ పద్ధతి సాగుతోంది నేటివరకు ఆ భూములను వారు సంవత్సర శిస్తుపైన సాగు జేస్తూనే ఉన్నారు ఈ క్రొత్త విధానం అమలుకు వచ్చినట్లయితే తెలంగాణా ప్రాంత ప్రజల జీవిత విధానమే తలక్రిందులై పోయే ప్రమాదం ఉన్నది అందుచేత ఈ క్రొత్త పద్ధతిలో తెలంగాణావరకైన గైరాను పోరంబోకు భూములకు పట్టాలు యిచ్చేపద్ధతి పాత జి ఓ ల ప్రకారం అవకాశం ఉండేటట్లు కల్పించాలని మనవి చేస్తున్నాను ఆ తరువాత చెరువుగట్టు భూములనుకూడ, చెరువులో నీళ్ళు లేనపుడు, హరిజనులకు, పేద రైతులకు ఇవ్వాలని, తెలంగాణా ప్రాంతంలో కొన్ని జి ఓ లు అమలులో ఉన్నాయి అదే అవకాశాన్ని ఈ క్రొత్త విధానంలోకూడ కల్పించి సంవత్సరం శిస్తుపైన యిచ్చే ఏర్పాట్లు చేయాలని సూచిస్తున్నాను ఇకపోతే నూటికి 10వంతులు గైరాన్ భూములను ప్రతిగ్రామంలోను, పశువులమేతకు ఉంచాలని ఈ క్రొత్త విధానంలో చెప్పబడింది ఇది చాలా పొరబాటు ఇదివరకటి హైదరాబాదు ప్రభుత్వం బాగా పరిశీలించే, నూటికి 10 వంతులు పశువులకు ఉంచాలన్న సమస్య లేకుండానే, ఏ హరిజనులు, పేదరైతాంగంఅయితే,ఈ గైరానుభూములలో సేద్యంచేస్తున్నారో వారికి ఆభూముల పట్టాలు యివ్వడం జరిగింది అదేపద్ధతిని ఈక్రొత్త విధానంలో కూడ చేర్చాలని మనవిచేస్తున్నాను 14నెంబరు జి ఓ లో వెనుకటి ప్రభుత్వం ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నది అసలు ప్రస్తుతం అసెంబ్లీముందు సభ్యుల అభిప్రాయ సేకరణకై దేనినైతే ఉంచారో, దానిని యిదివరకే ఆమోదించినట్లుగా జిల్లా, తాలూకా ఆఫీసర్లకు ఆర్డర్లు అందినవి దానిని అనుసరించే తెలంగాణా ప్రాంతంలో జమాబంది కార్యక్రమం తొందరలో ప్రారంభం కామన్నది దీనిని వెంటనే stay చేయకపోయినట్లయితే రూపాయకు 70రూ లు పెనాలిటీలు పడి, కొన్నివేలమంది ఈ జుల్మానాలకు గురి అయ్యే అవకాశం ఏర్పడుతోంది కాబట్టి ఈ జి ఓ గురించి తుదినిర్ణయం జరిగేవరకు దీనిని అపుదల చేయడానికి క్రింది అధికారులకు వెంటనే తెలయజేయవలసినదిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను ఈ క్రొత్త పద్ధతి ప్రకారం ఒక ఎకరం తరిగాని, 5 ఎకరాలు కుష్కి భూమిగాని అని అన్నారు ఇది సరియైన నిర్ణయంకాదని చెబుతున్నాను తెలంగాణా భూములకు, ఆంధ్రలో భూములకు చాల వ్యత్యాసం ఉన్నది అందుచేతనే తెలంగాణాలో కనీసం ఒక్కొక్క కుటుంబానికి ఒక్క family holding అయినా ఉండాలని హైదరాబాదుప్రభుత్వం నిర్ణయించినది టెనెన్సీ ఆక్టులో ఉన్న ప్రకారం ఒక basic holding భూమి

అయినా కనీసం యిచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను అంతేగాక ఇంతవరకు pending లో ఉన్న cases అన్నికూడ ఈ క్రొత్త జి ఓ ప్రకారం పరిష్కరించాలని ప్రభుత్వం అంటున్నది అదికూడ సక్రమమైన పద్ధతికాదు అసలు ఏ క్రొత్త చట్టమైనా అమలులోనికి వచ్చినప్పుడు అంతకుముందు అందులో ఉన్న శాసనాలవల్ల రైతులకు ఉన్న హక్కులను రద్దు చేయరాదు కాబట్టి ఇంతవరకు తెలంగాణాప్రాంతంలో అమలులో ఉన్న జి ఓ ల ప్రకారం ఇక్కడ రైతులకు కొన్ని ప్రత్యేక హక్కులు ఉన్నవి ఈ క్రొత్త జి ఓ అమలుకు రావడంతోనే, పాత జి ఓ లు రద్దుకావడంవల్ల తెలంగాణా రైతుల హక్కులకు భంగం వాటిల్లుతోంది అందుచేత ఆ పాత ప్రభుత్వ ఆర్డర్లలో ఉన్న విషయాలు, ఈ క్రొత్త దానిలో ఉంచి, వారికి అవకాశాలు కల్పించవలసినదిగా కోరుతున్నాను పోలీసుయాక్షన్ తరువాత, ప్రభుత్వ అనుమతిలేకుండా కొంతమంది హరిజనులు, తదితర రైతులు, ఏదైనా భూమిని సాగుచేయుచున్నట్లయితే, దానికి ప్రభుత్వం అంగీకరించి, 1954 సం నవంబరు 8 తేదీన ఒక జి ఓ జారీచేసినది అందులో వారియొక్క పొజిషన్ను అంగీకరిస్తూ పట్టాలు యివ్వవలసినదిగా ఆదేశించారు అటువంటి అవకాశాన్ని ఈ క్రొత్తదానిలో కూడ పెట్టవలసినదిగా కోరుతున్నాను సంవత్సర శిస్తు స్కీము ప్రకారం 1954 తరువాత కూడ సాగుచేస్తున్నట్లయితే, ఆ శిస్తును గుర్తించి ఆ భూమి వారికి యివ్వవలసినదిగా ఆర్డరు వేశారు దానిని 1958 వరకు extend చేస్తూ, ఏ హరిజనులు అయిన, లేక భూమిలేని పేద రైతులు అయిన ప్రభుత్వ భూమిని దున్నుతున్నట్లయితే, అతని శిస్తును గుర్తించి ఆ భూమి అతని పేరన పట్టా యిచ్చే పద్ధతి ఈ క్రొత్త విధానంలో ప్రవేశపెట్టవలెనని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ కె కోటిరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) అధ్యక్షా, ప్రభుత్వ భూములను, భూములులేని వారికి పంచిపెట్టే సందర్భంలో తయారుచేసిన రూల్సును, finalise చేయబోయేముందు, ఈ సభ యొక్క అభిప్రాయం తెలుసుకోవాలనే రెవిన్యూ మంత్రిగారి ఉద్దేశం కడుప్రశంసనీయమైనది ఈ సందర్భంలో నేను ఒకటి రెండు విషయాలు మనవిచేస్తాను అసలు ఈభూముల విషయంలో కొన్నికొన్ని దురభిప్రాయాలు ఉన్నాయని మానమ్మకము హరిజనులకు, ఇతర పేదవారికి, భూములు లేనివారికి భూమి కావాలనే కోరిక ఉండడం సహజమే దేశంలో ప్రతివారికి యింతో, అంతో భూమి ఉంటే లాభకరం అనే విషయంలో నాకు సందేహంగా ఉన్నది ఎవరికీ భూమి ఉండకూడదు అనే ఉద్దేశంలో నేను మాట్లాడడంలేదు నాకు గ్రామాలలో ఉండే అనుభవాన్ని

బట్టి చూస్తే, ప్రతివారికి కొంతభూమి ఉండాలనేదానిలో కొంత అనర్థం ఉన్నది అందులో ఏమీ సందేహంలేదు

సాధారణంగా భూమి వుండేవారందరిని రైతులు అని అంటారు ఎంత భూమి ఉన్నప్పటికి రైతుగానే భావించబడతాడు దానిఫలితం ఏమంటే— కొద్దిగాఉన్న భూమివల్ల ఆరైతుకుసంవత్సరానికి జరుగవలసిన పోషణజరుగదు, పోనీ ఇతరులవద్దకుపోయి కూలి చేసుకుందామా అంటే prestige కారణంగా సాధారణంగా కూలిచేయడు ఈవిషయమై స్నేహితులెవరికైనా కొంతమందికి సందేహంవుంటే నావెంట రమ్మనమనండి, చూపిస్తాను. చిన్నరైతుల పరిస్థితి కంటెకూలివారిపరిస్థితి ఎంతో మెరుగుగాఉందని నేను చెప్పగలను నాస్వంత ఊరిలో చిన్నచిన్న రైతులు భూములలో పనిచేసుకోడాన్నివదలి ఇతరపనులలో జీవిస్తున్న సంగతి చూపిస్తాను కూర్మయ్యగారికి కాని తదితరులకుకాని సందేహంవుంటే నావెంట రావాలని కోరుతున్నాను కొన్ని ప్రదేశాలలో కొద్దిభూమివుంటే సరిగ్గా సాగుచేయడానికి సాధ్యంకాదు నల్లరేగడిప్రదేశంలో భూములను సరిగ్గా దున్నాలంటే ఎద్దుల జతఉండాలి ఎద్దులజత 7, 8 వందల రూపాయిలైనా పెడితేనేకాని రాదు అంతఖర్చుచేసి సేద్యంచేద్దామనిఅంటే రెండు మూడు ఎకరాలుచాలవు ఎద్దులను పోషించాలంటే సంవత్సరానికి పొలంలో పండే తిండికాకుండా 500, 1000 రూపాయిలవరకు ఖర్చు అవుతుంది కొద్దిగా భూమివుండాలనేకోరిక సహజమే అయినప్పటికి అంత ఉపయోగకరంగా ఉండదని నానమ్మకం చాలామంది తమతమ అనుభవాలను గురించి మాట్లాడుతారు మనదేశంలో మెట్టభూములు చాలఉన్నాయి, పనికిమాలిన భూమికూడ చాలఉన్నది దానినికూడా వ్యవసాయం చేసుకుంటున్నాము ఇరిగేషన్ సౌకర్యాలు బాగా వృద్ధిచెంది వ్యవసాయానికి చాల అనుకూలతలు జరిగినట్లయితే కొద్దిభూమిఅయినా చాలుతుందేమో, అయినప్పటికిని దేశంలో ప్రతివానికిని భూమిఇవ్వడానికి సాధ్యం అవుతుందా? సాధ్యం కానప్పుడు ఎంతో కొంతభూమిఉంటే బాగుంటుంది అన్నకోరికవల్ల ప్రయోజనంఏమి? ఆంధ్రప్రాంతంలో ఇదివరలో లెక్కలుచూశాము ప్రతివానికి భూమిఇవ్వాలంటే మనిషికి 75 సెంట్లుకంటె హెచ్చురాదు తెలంగాణాలో కొంచెం హెచ్చుగా రావచ్చునేమో అయినా అక్కడకూడా మూడు నాలుగెకరాలుకన్న హెచ్చురాదు ఆమూడు నాలుగెకరాలతోనే జీవించడానికి సాధ్యం అవుతుందా? కాదు మరి **remedy** ఏమిటి అని అడుగవచ్చును ప్రస్తుతం పోషణ జరగాలికదా అని అనవచ్చును మనదేశం సేద్యంమీదనే ఆధారపడకుండా **industrialise** కావాలని ప్రతివానికోరిక సేద్యంపైన ఆధారపడినవారిలో కొంతమంది పరిశ్రమలలోనికి వెడతారు వ్యవసాయం

పైననే ఇంతగా ఆధారపడి నూటికి 70 మంది గ్రామాలలో ఉండడమే మన దరిద్ర్యానికి కారణమని పశ్చిమదేశస్థులు చెబుతారు దానిని కొంత వరకు మనం నమ్మవలసిఉంటుంది. దేశంలో పరిశ్రమలు హెచ్చుతున్నకొద్ది wages హెచ్చుతాయి దానితో గ్రామాలలోని వారు కొంతమంది తక్కువ కూలివచ్చే గ్రామాలను వదిలి పెద్దపట్టణాలకు వెడతారు దాని ఫలితంగా గ్రామాలలో మిగిలినవారికి భూమి హెచ్చుగా దొరుకవచ్చును. లేకపోయినా వ్యవసాయకూలి హెచ్చుఅవుతుంది అదే remedy కాని ప్రతి వానికి భూమి కావాలంటే సాధ్యపడేదికాదు దానివల్ల ఫలితంఉండదు అని నానమ్మకం Consolidation of holdings గురించి ఒకబిల్లు చేస్తున్నాము ఒకవైపు అటువంటి చట్టంచేస్తూ ఇక్కడ 5 ఎకరాలమెట్ట ఒకఎకరం తరిభూమి ఇస్తే చాలునని రూల్సు చేస్తున్నాము ఇవిమాత్రం చిన్న fragments కావా? కొద్దిభూమి ఉండడంవల్ల వ్యవసాయానికి అనుకూలంగా ఉండదు అనుకుంటే ప్రభుత్వమే కొద్దికొద్దిగా భూమిని ఇవ్వడంవల్ల ఏమీ ఉపయోగం ఉండదని నా నమ్మకం Landless people కు భూములను ఇచ్చే సందర్భంలో ప్రతి వానికి భూములు ఇవ్వాలనే ఉద్దేశంతో ఒకటిరెండు ఎకరాలను ఇవ్వడంకంటె కుటుంబపోషణకు తగినంత భూమిని ఇవ్వడం మంచిది పశువుల కోసమని కొంతభూమి ఎందుకు ప్రత్యేకం చేయాలని కూర్మయ్యగారు అడిగారు అందరికి భూమి కావాలనే కోరికఉన్నపుడు పశువులకై ప్రత్యేకించడం అంటూ మాని వేస్తే ప్రతివానికి మరికొంత భూమివస్తుందికదా అనుకోవడం సహజం సేద్యం దేనిమీద ఆధారపడిఉన్నది? మనదేశంలో హెచ్చుగా ఉత్పత్తి జరగడంలేదు అంటే, పశువులమేతకు సరియైన సదుపాయాలు లేకపోవడమే కారణమని నా అభిప్రాయం రైతులే పశువుల మేతకు కొంతభాగాన్ని వినియోగించాలంటే సాధ్యంకాదేమో ఇతర దేశాలలో పరిస్థితులు ఎట్లా ఉన్నా ఇక్కడ రైతులకు ఎంతో పండించాలని ఆశ ఉన్నది అందుచేత ప్రభుత్వం భూమిని ఇతరులకు ఇచ్చే సందర్భంలోనైనా పశువులమేతకు కొంత వదలడం అవసరం ఇదివరలో ప్రతిగ్రామంలోను బీడు భూములుండేవి జనసంఖ్య హెచ్చినకొద్ది అంతా వ్యవసాయంలోనికి తీసుకొనడంవల్ల బీడుభూములు తగ్గిపోయాయి బీడు భూములు ఉంచవలెననేది చాల ముఖ్యమైన విషయం, తప్పకుండా ఆమోదించ వలసినదే Public purposes కోసం కూడ కొన్నిభూములను వదిలిపెట్టవలసి యున్నది నల్లరేగడి ప్రాంతాలలో ఎవరో పుణ్యాత్ములు పశువుల నీళ్లకోసము కుంటలను ఏర్పాటుచేశారు జస్టిస్‌పార్టీ వారి హయాంలో భూములు కావా లనేవారికి కుంటలను assign చేయడం జరిగింది తరువాత కుంటలను తెగ గొట్టి పశువులకు నీళ్ళులేకుండా చేశారు పశువులు బైటకు వెళ్లాయి అంటే

నీళ్లు అవసరం ఎండాకాలంలో బావులలో నీళ్ళు తక్కువగా ఉంటాయి అనుచితంగా కుంటలను reserve చేయకుండా assign చేయడం జరిగింది Tank beds లో కొన్నిసంవత్సరాలుగా సాగుచేస్తున్న భూమిని వారికి వదలి వేయాలనే కోరిక ప్రబలంగా ఉన్నది ఈరోజున tank-bed తగ్గిపోయిందనే అనుకుందాము సాధ్యమైనంతవరకు ఇరిగేషణ సౌకర్యాలు వృద్ధిచేసి ఉత్పత్తి హెచ్చు చేయాలనేది ప్రభుత్వవిధానంగా ఉన్నది ఈరోజున tankbed భూమిని ఇతరులకు ఇస్తే, రేపు tank-bed ను మరమ్మతు చేసినట్లయితే వారికి హెచ్చుగా compensation ఇచ్చిగాని తీసుకోడానికి వీలులేదుకదా కొన్ని చెరువులలో నీళ్ళు నిండా ఉండకుండా ఉండవచ్చును కాని silt ను తీసి capacity ని హెచ్చు చేయవలసివచ్చినపుడు కట్టనుకూడ హెచ్చుచేయవలసి ఉంటుంది నీళ్లు నిలవని ప్రదేశంకూడా అప్పుడు మునిగిపోతుంది ఆ భాగాన్ని assign చేస్తే హెచ్చు compensation ఇచ్చి కొనుక్కోవలసి ఉంటుంది వీటినన్నింటిని ఆలోచించి assign చేయకుండా lease out చేస్తే బాగుంటుందని అనుకున్నారు అదే రకంగా ప్రాజెక్టు భూములనుకూడ పూర్తిగా assign చేయకుండా ఉండాలి

పెద్దకుటుంబాలు వున్నవి ఈకుటుంబాలలో పదుగురు ఎనమండుగురు వుంటారు వారికి 50ఎకరాలభూమి వుండవచ్చును అటువంటిసందర్భములోఒకరు వచ్చి మాకు భూమి కావాలని కోరినపుడు మీకు అంతభూమి వుందికదా ఇంకా మీకు భూమి ఎందుకు అని అనుకొంటాము. ఈ joint కుటుంబాలలోవున్న వారికి 5 ఎకరాల తరిభూమి వున్నదా లేదా అని చూసి వారికికూడ యివ్వవలయును కాని ఇంత భూమి వుందికదా అని వారికి ఇవ్వకుండా వుండడము న్యాయముకాదు అనంతపురంజిల్లాలోని 50 ఎకరాలు కలిగిన ఒక గొల్ల వున్నాడు అతడు భూమికావాలని apply చేసినపుడు ఇవ్వలేక పోయినాము నిజముగా చూస్తే వారి కుటుంబములో 40 మందో, 50 మందో వున్నారు 200 ఎకరాలు భూమివున్నా మనిషికి 5 ఎకరాల భూమిరాదు దానికి సరియైన provision తయారుచేయవలసినదని మంత్రిగారికి విన్నవిస్తున్నాను ఈ భూములను భూములు లేనివారికి ఇస్తామన్నారు హరిజనులకు preference ఇస్తే ఇవ్వవచ్చును భూమి ప్రతివారికి అవసరమే గ్రామాలలో వున్న పరిస్థితినిబట్టి చూసి ఇవ్వవలసి వుంటుంది రెడ్లు, కమ్మలు, నాయుళ్ళు పెద్దకులాలవారని అంటారు వీరిలోమాత్రము ఎంతమంది బీదవారులేరు? బీదవాడైన ప్రతివానికి భూమి యివ్వవలయును కాని కులాన్నిబట్టి ఇచ్చుట తప్పని నాఅభిప్రాయము ఈ అవకాశము యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను

శ్రీమతి కె కనకరత్నమ్మ (నరసంపేట) అధ్యక్షా! రెవిన్యూ మంత్రి గారు పాత ఆంధ్ర, తెలంగాణా rules ను జతపరచి తయారుచేయు rules లో కొన్ని సూచనలు, మార్పులు ఏమైనావుంటే చెప్పవలసినదని చెప్పారు అయితే తెలంగాణాలో ఖారిస్‌కాతా గవర్నమెంటు భూములను చాలమంది పట్టాలు లేకుండా సాగుచేసుకొంటున్నారు 50, 100 సం॥ల నుంచి సాగుచేసుకొంటున్నప్పటికి వారికి పట్టాలు ఇంతవరకు ఇవ్వలేదు అన్న విషయాన్ని వారు ఆలోచిస్తారని మనవిచేస్తున్నాను కుటుంబ కమతముక్రింద ౫ ఎకరాల కుష్కిగాని, లేక 1 ఎకరము తరిగాని తెలంగాణాలో పెట్టినరీతిగా వుంచుతామని మంత్రి గారు సెలవిచ్చారు ఇకముందు గవర్నమెంటుకువచ్చు భూములను పంచునపుడు ఈrulesను అమలు చేయవచ్చును అని నాఅభిప్రాయము అడవులు కొట్టుకొని కష్టపడి సాగుచేసుకొంటున్న భూములనుంచి వారిని వెళ్ళగొట్టడము అంత న్యాయముకాదు ఈ భూములున్న వారివద్దనుంచి తీసుకొన్నట్లయితే వారు చాల యిబ్బందుల పాలవుతారని తమద్వారా మనవిచేస్తున్నాను తెలంగాణాలో police action అయిన తరువాత అధికావహారోత్పత్తికొరకుభూములను సాగుచేసుకొనమని పట్టాలు లేకుండా యివ్వడం జరిగింది వ్యవసాయము చేసుకొనడానికి అవకాశ మిచ్చారు దానిమీద 10, 12 సం ల నుంచి సాగు చేసుకొంటున్నారు ఆ భూములు మీరు చూచినట్లయితే రాయిరప్పలతో కూడిన భూములు కాని సారవంతమైన భూములు కావని తెలుస్తుంది ౫ ఎకరాలు అని చెప్పి మిగిలిన భూమిని తీసుకొన్నట్లయితే వారు చాల యిబ్బంది పడుతారు పాకాల చెరువుక్రింద 12 వేల ఎకరాల భూమివుంది దానిలో 2 వందల ఎకరాల భూమి షికారుకుగాను, వదిలిపెట్టి వుంది చాలామంది దానిని కూడ సాగుచేసుకొంటున్నారు వారికి కూడ పట్టాలు యివ్వలేదు వారికి పట్టాలు యిచ్చి, సౌకర్యములు కల్పించవలసినదిగా కోరుచున్నాను పాకాల తాలూకా tribal areas లో development కొరకు డబ్బు ఖర్చు చేస్తున్నాము కోయలను అభివృద్ధిలోనికి తీసుకొని రావాలన్నట్లయితే ఈ 1 ఎకరము తరి, ౫ ఎకరాల కుష్కి వారికి చాలదని మనవిచేస్తున్నాను ఆంధ్రలోని పోరంబోకులకు ఇక్కడి వాటికి వ్యత్యాసము వుంది వారు ఇదివరకు సాగుచేసుకొంటున్న భూములను వారికి వదలిపెట్టాలి కొత్తగా భూములు యిచ్చేవారికి ఈ rules apply చేస్తే బాగుంటుంది కోయలకు వ్యవసాయము సరిగా రాదు వారివద్దనుంచి ఇంకా భూమి తీసుకొన్నట్లయితే వారు మరింత ఇబ్బంది పడుతారు మన ప్రభుత్వాలకు వారిని పైకి తీసుకొని రావాలనే ధ్యేయము వున్నది అందుచే వారికి సహాయము చేయాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను

శ్రీ బి నరసింహారెడ్డి (సూర్యాపేట-జనరల్) అధ్యక్షా, ఈ సమస్య మంత్రిగారు చెప్పినట్లు పూర్తిగా పరిష్కారము కావాలి ఆంధ్రలోని విషయం అంతగా నాకు తెలియదు తెలంగాణాలో మాత్రము ఇది జటిల సమస్యగా తయారై వుంది దానిని పరిష్కారము చేయకపోతే అనేక చిక్కులు రావడము జరుగుతోంది ఈ విషయములో ప్రభుత్వ వైఖరి ఏమిటన్నది ముఖ్యాంశము భూసంస్కరణలలో ఇది మొదటి భాగమని ప్రభుత్వమువారు గుర్తించారు బంచరాయి గైరానుభూములు 30 లక్షల ఎకరాలభూమి వుంది. దీనిలో చాల భాగము సాగుచేసుకొంటున్నారు రంగారెడ్డిగారు ఒక సందర్భములో 13 లక్షల ఎకరాల భూమిని తెలంగాణాలో పంపకము చేసినామని చెప్పారు బూర్గుల రామకృష్ణరావుగారి ప్రభుత్వము వీనిలో కొన్ని మినహాయింపులు చేశారు Backward classes వారు ఈ భూమిని సేద్యము చేసుకొంటున్నట్లయితే ఈ rules వర్తించవని అన్నారు బీదరైతులకు భూములు యివ్వాలి అధికాహారోత్పత్తికి ఈ బంచరాయి భూములను పంపకము చేయాలి గతానుభవాలను, మినహాయింపులను దృష్టిలో పెట్టుకొని ఈ rules ను మార్పు చేయవలసిన అవసరం వుంది

ఇప్పుడు సేద్యములో ఉన్న లక్షల ఎకరాల భూమికి పట్టాలుయిచ్చి అధికాహారోత్పత్తికి దోహదం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ఈ లాండ్ ఎసైన్‌మెంటువల్ల బీదరైతు కూలీలకు లాభం జరుగుతుందా ? లేక ఆభూముల నుంచి వారిని బేదఖలు చేయడం జరుగుతుందా అనే విషయం మనం బాగా పరిశీలించాలి ప్రభుత్వం చెప్పే 30 లక్షల ఎకరాల భూమిలో సాధ్యమైనంత వరకు ఎక్కువ భూమిని బీదరైతులకు యివ్వాలి ఇదివరకే ఒకరకంగావున్న యీ 10% (బంచరాయి) భూమి కేటాయింపు ఆచరణలోకి రాదనిచెప్పి ఇప్పుడు మళ్ళీ యీరూల్సులో పొందుపరచారు ఈ విషయం ప్రభుత్వమునకు తెలియదా అని అడుగుతున్నాను మా అనుభవంలో ఈ 10% బంచరాయి నూటికి 90 గ్రామాలలోలేదు సేద్యంలో ఉన్నదీ, లేనిదీ కలిపిచూసినా 10% లేదు ఇప్పుడు ఈ 10% రూలు అమలుజరపాలంటే, సేద్యంలోవున్న భూమినుంచి అధికంగా బేదఖలుచేయించే ప్రమాదం ఉన్నది తరి అయితే 1 ఎకరం, ఖుష్కీ అయితే 5 ఎకరాలు ఉంచి అంతకుమించిన భూమిని తీసుకుంటామని ఈ రూల్సులో ఉన్నది. అవిధంగాచేస్తే బీదరైతులు చేసుకునే ఆ బంచరాయి భూమి ఒక బేసిక్ హోల్డింగ్ మేరకుకూడ మిగిలే అవకాశం ఉండదు ప్రభుత్వం యొక్క ఈవైఖరి లాండ్ ఎసైన్‌మెంటు వైఖరా, లేక లాండ్ ఎవిక్షన్ వైఖరా-అని

సూటిగా ప్రశ్నించవలసి వస్తోంది ఇటువంటి భూమి ఒకలక్ష ఎకరాలు సేద్య ములో ఉన్నది ఈ 10% రూలుప్రకారం బేదఖలుచేస్తే అధికాహారోత్పత్తికి చాలనష్టం జరుగుతుంది ప్రభుత్వంయొక్క ఈ లాండ్ ఎసైన్మెంట్ వైఖరి అధికోత్పత్తికి తోడ్పడదు ఇది బీదరైతు కూలీలకు భూములు యిచ్చే వైఖరి కాదు చాల హానికరమైనటువంటిది

శ్రీ కె వెంకటరావు ఏమి చేయయమంటారో చెప్పమనండి

శ్రీ బి నరసింహారెడ్డి ఈనాడున్న బంచరాయి భూములలో ఏభూమి సేద్యమునకు అనుకూలమో, ఏది అనుకూలంకాదో నిర్ణయంచేసి అది గీటు రాయిగా పెట్టుకోవాలి ఇంత పర్సెంటేజి భూమిని వదలిపెట్టాలనేది కాకుండా సేద్యమునకు పనికివచ్చేది ఏదో, పశువులమేత అక్కరకువచ్చేది ఏదో దృష్టిలో పెట్టుకొని ఈసమస్యను పరిష్కరించుటకు పూనుకోవాలి అందుకు ఒకకమిటీని వేసి ఆలోచించి ఆసమస్యను పరిష్కరించాలి ప్రభుత్వం యిచ్చే ఈభూములు ఒక బేసిక్ హోల్డింగ్ మేరకు ఉంచాలి ఒక ఎకరం అంటేమాత్రం చాలాహాని జరుగుతుందని, ఈ సమస్య పరిష్కారంకాదని మనవిచేస్తున్నాను ఈనాడు భూమిని సేద్యంచేసి ఆహారోత్పత్తిని ఎక్కువచేయుట ముఖ్యం దానికి లోబడి పశువులమేతకు ఏర్పాటు చేయాలి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం యీ రూల్సులో మార్పులు తీసుకొనిరాగలదని ఆశిస్తున్నాను

శ్రీ కె యల్ నరసింహారావు అధ్యక్షా, ఈ లాండ్ ఎసైన్మెంట్ రూల్సుమీద positive గా సూచనలు యివ్వమని మంత్రిగారు కోరుతున్నారు ఇప్పుడు ఈ సమస్య మీద తీవ్రంగా చర్చలు జరుగుతున్నప్పుడు, వాటిని మంత్రి గారు positive గా తీసుకొని యీ రూల్సును సరైన పద్ధతిలో సవరించుటకు ప్రయత్నంచేస్తే బాగుంటుందని చెబుతున్నాను ఈ prohibitory list లో ప్రత్యేకంగా పేర్లు యిచ్చారు పోరంబోకులు ఉన్నవి దాని విషయం మంత్రి గారు చెప్పారు పోరంబోకులు అని దీనిలో స్పష్టంగా ఉన్న కారణంచేత ఆ విషయమై స్థానికంగా కొంత గందరగోళం జరుగుతోంది అందువల్ల పోరం బోకుల విషయమై స్పష్టంగా clarification చేయాలి లేకపోతే సమస్య పరిష్కారంకాదు తెలంగాణా విషయంలో ప్రభుత్వ భూములు పేదరైతులు, వ్యవసాయ కూలీలు చేసుకొనే సందర్భంలో గాయరాన్ అనేది అడ్డము వస్తు న్నది గ్రామాల్లో 10% పశువుల మేతకు వదిలిపెట్టాలనేది ఎప్పుడో ఆచరణలో లేకుండాపోయింది ఆ రూలును అంటిపెట్టుకొని స్థానికఉద్యోగులు, ఆ భూము లను సేద్యం చేసుకొంటున్నవారిని బెదరించి ఏదో రకంగా జేబులు నింపుకొను టకు గాని, లేక వారిని బాధలకు గురిచేయడానికి గాని, కాగితాలమీద ఈ

యాలు ఉపయోగపడుతున్నది దానిని గురించి వెనుకటి హైదరాబాదు రాష్ట్రంలో ఆందోళన చేశారు అనేక సందర్భాలలో ప్రభుత్వం ఆ పట్టుదల నుంచి క్రమంగా వెనక్కు తగ్గుతూ వచ్చింది తరి భూములు చేస్తుంటే 10% లేకపోయినా బేదఖలు చేయవద్దని అన్నారు ఎక్కువ చేస్తుంటే హరిజనులయితే వారికే వదిలిపెట్టాలని అన్నారు 10% లేదు అనేదానిని పట్టుకు కూర్చొని బేదఖల్లకు పూనుకొనవద్దని ఉన్నది

శ్రీ కె వెంకటరావు ఎక్కడ ఉన్నది ?

శ్రీ కె యల్ నరసింహారావు పాత రూల్సులో ఉన్నది ఇంత ఆందోళన జరిగిన తరువాత, ప్రజలకు ఈనాడు భూమి పెద్ద సమస్యగా ఉంటూ వారు అనేకరకాల యిబ్బందులు పడుతూంటే, ఈ రూల్సు అమెండ్ చేసి తీసుకువచ్చి 10% తప్పనిసరిగా ఉండాలనడం ఏ విధంగానూ సమర్థనీయంగా లేదు ఒకప్రక్క మానవుడు భుక్తికొరకు అనేక యిబ్బందులు పడుతూ కటకట లాడుతున్న సందర్భంలో అతనికి భోజన వసతి సౌకర్యాలు చేయకుండా, పశువుల మేతకు 10% మినహాయించుట సమంజసముగాను, సబబుగాను లేదు. అడవి ప్రాంతంలో ఈ సమస్య రాదు గాని, బయలు ప్రాంతంలో బంచరాయి మిగిలిలేదు బీద రైతులు, హరిజనులు, వ్యవసాయ కూలీలు సేద్యం చేసుకొంటున్నారు అధికారులు వత్తిడి చేసినా, పెనాల్టీలు వేసినా, అనేకరకాల బాధలకు గురి అవుతూ, సేద్యం చేసుకొంటున్నారు అటువంటివారిని బేదఖలు చేయుటకు యిప్పుడు రూల్సును కల్పించుట సరైన పద్ధతి కాదు, అది సమంజసమైన విధానం కాదు ఆ విషయం ప్రభుత్వం ఆలోచించవలెనని కోరుతున్నాను ఈ బంచరాయీల విషయంలో ప్రభుత్వమే యిదివరకు వెనక్కు తగ్గుతూ వచ్చింది దానినికూడ మీరు (యీ ప్రభుత్వం) కాదంటున్నారు

శ్రీ కె వెంకటరావు అసలు బంచరాయీ ఉంచనక్కరలేదంటారా ?

శ్రీ కె యల్ నరసింహారావు అవును మొత్తంగా యీ బంచరాయీ అంటూ తీసివేసి పేదవారికి పంచిపెట్టగలిగితే మంచిదే లేకపోతే ఏ 30% గాని, 40% గాని ఉంచుటకు ప్రయత్నించండి కాని ఇప్పుడు చేసుకొంటున్నవారిని బేదఖలు చేయుట సరైన పద్ధతి కాదని చెప్పదలచుకొన్నాను

ఎసైన్‌మెంటు చేయటానికి "పేదరైతు" అనేవాడిని నిర్వచించారు, అతనికి ఉన్న స్వంతభూమితో కలిపి, ఒక ఎకరం మాగాణి, 5 ఎకరాల మెట్టభూమి ఇస్తామన్నారు అయితే ఇప్పటివరకు భూమి చేస్తున్నవారు ఉన్నారు హైద్రాబాదు ప్రభుత్వం రైతులకు కొన్ని అండర్ స్టాండింగ్సు ఇచ్చింది అతడు గవర్న

మెంటు లాండ్ ఒక బేసిక్ హోల్డింగ్ లోపల చేసుకుంటే అతడిని బేదఖలు చేయటానికి వీలులేదు. లావనీరూల్సు ప్రకారం అతనికి పట్టా ఇవ్వవలెననే విధానాన్ని ఆనాడు ప్రభుత్వం చేపట్టింది. ఒక ఫామలీ హోల్డింగువరకు చేసుకొంటూ ఉంటే, వాళ్ళదగ్గర భూమిశిస్తుకు 16 రెట్లు డబ్బు తీసుకొని, వాళ్ళకు పట్టాలివ్వవలెననే విధానాన్ని అప్పటి ప్రభుత్వం చేపట్టింది. ఇవాళ ఆ రూల్సు అన్నింటిని సస్పెండ్ చేస్తున్నాము. ఈనాటివరకు ఆ భూమిమీద సాగుచేసుకుంటున్నవాళ్ళకు ఇదే సూత్రం వర్తింపచేసినట్లయితే స్థానికంగా కొన్ని ఇబ్బందులు వచ్చే అవకాశము ఉన్నది. జి. ఓ. వచ్చేవరకు, ఒక బేసిక్ హోల్డింగులోపు భూమి సాగుచేసుకుంటున్న వాళ్ళను ఏ పరిస్థితులలోను బేదఖలు చేయకూడదనే పద్ధతిని యీ ప్రభుత్వము చేపట్టడము చాలా అవసరమని నేను అనుకుంటున్నాను. ఒక ఎకరం మాగాణి భవిష్యత్‌లో ఇవ్వటం అన్నది ఏమిటో నాకు అర్థంకాలేదు. ఒక ఎకరం మాగాణీభూమి ఇస్తున్నామన్నారు. ఫస్టుక్లాస్ మాగాణి భూమి, 5 నెలలనుండి 8 నెలలవరకు నీటికి అవకాశం ఉన్న భూమి ఒక ఎకరం ఇస్తున్నారంటే దానివల్ల రైతుకు బ్రతుకుతెరువుకు ఆధారం కల్పిస్తున్నారని మనం అనుకోవచ్చు. అల్లాగే మంచి రేగడి మెట్ట భూమి ఐదు ఎకరాలు ఇస్తే, అతని కుటుంబానికి సరిపోతుందని మనం అనుకోవచ్చు. కాని యీనాడు తెలంగాణాలో ఉన్న భూమిని, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని భూములతో సమానంగా చూస్తున్నారు. అక్కడ ఉన్న ఒక ఎకరాన్ని, తెలంగాణాలోని ఒక ఎకరాతో పోల్చడం సరైనదికాదు. తెలంగాణాలో తరిభూమి సాగు చెరువులక్రింద బావులక్రింద చేయవలసి ఉంటుంది. చెరువులు నిండితేగాని నీరు రానటువంటి తెలంగాణా మాగాణి భూమి ఒక ఎకరం ఇచ్చి రైతును సంతృప్తి పర్చటం సరైనదికాదు. అక్కడ వచ్చే ఆదాయాన్ని దృష్టిలోపెట్టుకొని యీ భూమి ఎసైన్ చేయటానికి ప్రయత్నం చేయటం చాల అవసరమని నేను అనుకొంటున్నాను. మా అడవిప్రాంతంలో కావలసినంత ప్రభుత్వ భూమి ఉన్నది. ఆ భూమి ఎసైన్ చేయటానికి యోగ్యంగా ఉన్నది. అక్కడ భూమి కావాలనే రైతాంగం వత్తిడిలేదు. అక్కడ రైతులకు ఇంకా ఐదు ఎకరాలుగాని, పది ఎకరాలుగాని అదనంగా ఎసైన్ చేయటములో వెనుకంజ వేయవలసిన అవసరం ప్రభుత్వానికి లేదు. అక్కడ వ్యవసాయం చేసేవారికి యీ సీలింగుకన్నా భూమి ఎక్కువ ఉన్నప్పటికీ, దానిని వారికి ఇవ్వటం న్యాయంగా ఉంటుంది. ఈ భూమి నిర్ణయించటంలో అక్కడ ఉన్న వ్యవసాయ విధానం, ఉత్పత్తి పద్ధతి దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి. తప్పితే స్ట్రిక్టుగా ఒక ఎకరం మాగాణి, ఐదు ఎకరాల మెట్ట ఇవ్వాలని చెబితే, తెలంగాణా ప్రాంతంవారికి చాల నష్టం వస్తుంది.

తెలంగాణా ప్రాంతంలో దుబ్బ, చల్కా-భూములు ఉన్నవి ఆ భూమి ఐదు ఎకరాల చొప్పున రైతులకు ఇస్తే, అది ఎందుకూ ఉపయోగపడదు అందుకని అతడికి ఎవిధంగానూ ఉపయోగపడదు తెలంగాణా అందుకని రైతాంగానికి ఇవ్వవలసిన భూమిని కొంతవరకు పెంచవలసి ఉన్నది పాల్వంచ, ములుగు తాలూకాలలో చిన్న చిన్న గుంటలు ఉన్నవి అక్కడ ఒక ఎకరం ఇచ్చి, రైతు తన జీవితాన్ని పోషించుకోవాలంటే, అది కుదిరే విషయం కాదు మా ప్రాంతంలో తెగిపోయిన టాంక్స్ చాల ఉన్నవి ఆ టాంక్స్ బెడ్స్ నిర్మించటానికి ప్రభుత్వం ఇంతవరకు ముందుకురాదు వాటిని రిపేర్ చేయటానికి యీ ప్రభుత్వం సిద్ధంగాలేదు మేము వాటిని గురించి అడిగితే, అవి కట్టి లాభంలేదని ప్రభుత్వం చెప్పటం జరుగుతోంది అట్లాంటివాటి నన్నింటిని వెంటనే ఎటాన్డెంట్ టాంక్స్‌గా డిక్లేర్ చేసి, ఆలోపల ఉన్నటువంటి భూమినికూడ ఎసైన్ చేయటానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. మా ప్రాంతంలోఉన్న పరిస్థితి ఏమిటంటే,—ఒక సర్వేనెంబరు మొత్తం టాంక్ బెడ్‌గా డిక్లేర్ చేస్తారు కాని నీరు ఆ సర్వేనెంబరు అంతా ఆక్రమించుకోదు దాంట్లో కొంత భాగంలో మాత్రమే నీరు ఉంటుంది 50 ఎకరాలు సర్వే నెంబరు టాంక్ బెడ్ అని డిక్లేర్ చేస్తే, దాంట్లో 20 ఎకరాల మేరకే (చెరువు పూర్తిగా నిండినపుడు) నీరు ఉంటుంది తతిమ్మా 30 ఎకరాలు నీటికి బయట ఖాళీగా ఉంటుంది అట్లాంటి భూమినికూడ పట్టాకు ఇవ్వవలసిన అవసరము ఉన్నది దానిని మెట్ట చేయటానికి కాకుండా మాగాణీ చేయటానికి వాళ్ళు సిద్ధపడితే అట్లాంటి భూమిని పట్టాకు ఇవ్వటం చాల అవసరము తహశీల్దారు, డిప్యూటీ కలెక్టరుగారికి కొన్ని అధికారాలు ఇచ్చారు మెట్టభూమి తహశీల్దార్ ఇస్తాడు, మాగాణీభూమి డిప్యూటీ కలెక్టర్ ఇస్తాడు ఈవిభజన ఎందుకు అవసరమొచ్చిందో నాకు అర్థం కావడంలేదు. ఒక ఎకరం మాగాణీ అయిదు ఎకరాల మెట్టకు సమానం అంటున్నారు అటువంటప్పుడు ఐదు ఎకరాల మెట్టకు ఇవ్వటానికి అధికారం కలిగి దానిని న్యాయంగా ఆలోచించ గలిగిన తహశీల్దారు, ఒక ఏకరం మాగాణీ ఇవ్వటానికి ఎందుకు ఆలోచించలేదో నాకు అర్థంకాదు కాబట్టి ఇది సరైందికాదు దీనిని గురించి ప్రభుత్వం తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను ఈ ప్రొహిబిటరీలిస్టు కంప్లీటుగా తయారై అప్రూవ్ అయ్యేదాకా, ఇవాళ భూమి సాగుచేస్తున్నవారెవరూ బేదఖలుకారు అనే సౌండ్ వచ్చేటట్లుగా ఇక్కడ ఉన్నది కాని ఆచరణలో ఆవిధంగా జరగటంలేదు ఆంధ్ర ప్రాంతంలో ఉన్నాయో లేదో తెలియదుగాని తెలంగాణా ప్రాంతంలో "పనిపాటల కులాలు" అని కొన్ని ఉంటాయి హరిజనులు, చాకలి, కుమ్మరి, మంగలి, కమ్మరి ఇలాంటివాళ్ళు ఆ కులాల క్రిందకు వస్తారు మాదిగలు ఎంతభూమిని ఎన్ని కుటుంబాలవారు చేస్తున్నప్పటికీ,

ఆ 'కులంపెద్ద' పేరుమీదనే మొత్తం ఆభూమిని తీసుకొంటారు అందరూ కలిసి తలా ఒక అరక పెట్టుకొని దున్నుకొంటూఉంటారు మా అనుభవంలో కనబడు తున్నది ఏమిటంటే—ఒక గూడెంకు పెద్ద అయినవాడు, యీ ఎసైన్‌మెంట్ భూమి 5 ఎకరాల మాగాణిభూమి చేస్తున్నాడు ఇవాళ గవర్నమెంటువారు "నీ ఒక ఎకరం ఉంచుకొని తతిమ్మా నాలుగు ఎకరాలు వదలిపెట్టమని" అంటున్నారు ఇన్నేళ్ళుగా, ఆ గూడెం మొత్తం అంతా ఆ ఐదు ఎకరాలు చేసు కొంటున్నది అటువంటివాటిని ప్రత్యేకంగా పరిశీలించి, విచారించి, వాళ్ళంద రికి హక్కులు కల్పించే పద్ధతి దీంట్లో తీసుకురావలసిన అవసరము ఉన్నది దాని విషయంలోకూడ ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను

ముఖ్యంగా తెలంగాణాను బంచరాయి విషయం బాధిస్తున్నది ఏదైతే బంచరాయి 10 పర్సెంటు మాత్రమే ఉండాలని ప్రభుత్వం పట్టుబడుతుందో దాంట్లో ఏమీ న్యాయంలేదు అది ఎవరూ అంగీకరించటానికి సిద్ధంగాలేరు పేదలకు బంచరాయి భూములు ఇవ్వటానికి ప్రభుత్వం వెనుకంజ వేయవలసిన అవసరం లేదు ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసు కోవాలని కోరుతూ ముగిస్తున్నాను

శ్రీ కె అంతయ్య (సంగారెడ్డి - రిజర్వుడు) అధ్యక్షా, పోరంబోకులు, ఖారీజ్‌ఖాతాలు భూములు పంచటంలేదు అనుకొంటాను హైదరాబాదు జమానాలోనే, పదేళ్ల ఖబ్జాలు ఉన్నవి మాల్‌గుజారీ తావాన్లు పనున్నాలు కట్టుకొంటూవస్తున్నారు వారు కష్టపడి, సేద్యము చేసుకొని, ఖాబీజు కలిగి ఉన్నారు ఒకఎకరం తరి, ఐదు ఎకరాల ఖుష్కీ చొప్పున పంచుతామని మంత్రిగారు సెలవిచ్చారు గైరానీ పదిఎకరాలకు తగ్గించి పంచుతారా ? లేక ఆ భూములే ఇస్తారా ? అన్నది తెలియటంలేదు పోయిన సంవత్సరము మంత్రి గారిని మేము కలిసినపుడు వారు గైరాన్‌అంటే ఏమిటో, పోరంబోకులంటే ఏమిటో తమకు అర్థంకావటంలేదని, వాటిని తొందరగా పట్టాలు చేస్తామని సెలవిచ్చారు ఇప్పుడు యీ రూల్సు ప్రకారముచేస్తే, యీ పదేళ్ల ఖాబీజాలు బేదఖలు అయ్యే అవకాశాలు కనబడుతున్నవి. పూర్వము రెవిన్యూమంత్రిగా ఉన్న రంగారెడ్డిగారు గస్తీ 14 జారీచేసి, గైరాన్, పోరంబోకులు తక్కువ ఉన్నప్పటికి బేదఖలు చేయవద్దు, హరిజనులకు వెనుకబడిన జాతులకు తొందరగా పట్టాచేయాలని చెప్పారు ఆ విధంగా ఆ గస్తీ 14 లో చేయించారు ఇక్కడ హరిజనులకు ఎవరికీ ఐదుఎకరాల భూమిలేదు మా మెదక్‌జిల్లాలో, ఒక ఎకరం, రెండు ఎకరాలు చొప్పున పంచటము అయినది ఇప్పుడు 10 ఎకరాల గైరాణ భూమిని 5 ఎకరాలకు తగ్గిస్తారా ? ఇప్పుడు పదిఏళ్ళ ఖాబిజీలు బేదఖలు అయ్యే అవకాశాలు ఉన్నవి. ఇక్కడ ఎండిపోయిన చిన్నచిన్న చెరువులను

ఏక్‌సాల్ హర్రాజీ చేస్తున్నారు దానివల్ల పెదప్రజలకు మేలుగా ఉండేను వారు దానిని తీసుకొని, అందులో ఆనపతీగలు, శనగలు వేసుకొంటున్నారు అది ఇప్పుడు బందు చేయబోతున్నారు దానివల్ల పేదప్రజలకు నష్టము ఉన్నది ఎండిపోయిన చెరువులను కుంటలను ఏక్‌సాల్ హర్రాజుకట్టి పేద వాళ్ళకు ఇస్తే, వారు ఆనపతీగలు, శనగలు వేసుకొని లాభపడే అవకాశాలు ఉన్నవి కాబట్టి మంత్రిగారు పదేళ్ళ ఖారిజల్ బేదఖల్ కాకుండా చూడాలి రంగారెడ్డిగారు చేసిన గస్తీ ప్రకారం, భూమి తక్కువ ఉన్నప్పటికి, దానికి పట్టా ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ ఎస్ వి కె ప్రసాద్ (చెన్నూరు) అధ్యక్షా, ఈ land assignment సమస్య తెలంగాణాలో police action జరిగినప్పటినుంచీ కూడ ఒక ముఖ్యమైన సమస్యగా ప్రజలను, ప్రభుత్వాన్నికూడ వెంటాడుతూ వచ్చింది ఇక్కడ వుండే కొన్ని ప్రత్యేక పరిస్థితులవల్ల యీ సమస్యకు చాల తీవ్రత వచ్చినది ఇక్కడ వ్యవసాయానికి యోగ్యమైన భూమి అట్లానే పడివుండడానికి ఒక ప్రత్యేక కారణం వున్నది రైతులు విపరీతమైన పన్నులు కట్టుకోలేక కొన్ని భూము లను వదిలిపెట్టడం జరిగింది ఖారిజ్ ఖాతా భూములంటే యీ విధంగా వదలి పెట్టబడిన భూములే లక్షలకొలది ఎకరాల భూమిని ఆ విధంగా వదలడం జరిగింది మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలలో ఇటువంటి భూములు లేవు ఇదివరకు బంచరాయికి 20 శాతం reservation అనేది ఉండేది ఆ తరువాత అది 10%కు తగ్గించబడింది దానినిబట్టి వ్యవసాయంలో కూడ మార్పులు వచ్చాయి వందల వేల ఎకరాలు కలిగివున్న భూస్వాములు, వారిక్రింద వుండే కౌలుదార్లను, రైతులను తొలగించి కొన్ని భూములను అమ్ముకోడం, స్వంత వ్యవసాయం పెట్టుకోడంవల్ల రైతులలో భూదాహం పెరిగింది భూములు కావాలని భూములులేని రైతుల కోర్కె ఎక్కువ అవడంవల్ల ప్రభుత్వం యొక్క permission అయినా లేకుండా వారంతటవారే కబ్జా పెట్టుకొని వ్యవసాయం చేసుకోడానికి ప్రారంభించారు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకో వాలి ప్రజలు గొర్రెలను, మేకలను మేపుకొని జీవించే పరిస్థితి క్రమేపీ తగ్గి పోయింది ఇప్పుడు బంచరాయి అనే భూమి ఎక్కడా లేదు ఊరికే కాగితా లలో మాత్రం ఉన్నది గ్రామాలలో 4%, 5% బంచరాయి భూమికూడ లేదు ఇదివరకు హైదరాబాదు రాష్ట్రంలో 3 వ వంతు జాగీర్దారు ఏరియా వుండేది జాగీర్దారు ప్రాంతంలో బంచరాయి భూమి అనే సమస్యే లేదు. ఆ భూములన్నీ పట్టాలమీద ఇవ్వడం జరిగింది ఇక, బంచరాయి భూమి లేనే లేదనే విషయం ప్రభుత్వానికి కూడ తెలుసు ఇక రైతువారీ భూములున్న ప్రాంతాలలో బంచరాయి అనేది నామకః ఉంటున్నది ఈ బంచరాయి భూము

లలో మేకలను, పశువులను మేపుకొని అభివృద్ధి చెందవచ్చుననే అభిప్రాయం ప్రభుత్వానికి వున్నట్లయితే ఆ అభిప్రాయాన్ని ఎంత త్వరలో తొలగించుకొంటే అంత మంచిది ఇప్పుడు, బంచరాయిలలో పశువులకు అవసరమైన మేత లభించడం లేదు

పట్టాస్వామి అయినా తనభూమి ప్రక్కనవున్న కొంత బంచరాయని ఆకట్టుకొనివుంటే అక్కడ గడ్డిపెరుగుతుంది కాని ఇప్పటి పరిస్థితులనుబట్టి గడ్డి పెరుగుతుంది, పశువులను మేపుకోవచ్చు అనుకోవడం పొరపాటు మేకలను, గొఱ్ఱెలను మేపుకోవచ్చునంటారు మేకలు ఎక్కువగా చిన్నచెట్లమీద ఆధార పడి జీవిస్తాయి ఇప్పుడు గొఱ్ఱెలను మేకలను మేపుకొనేవారుకూడ తగ్గిపోతు న్నారు 4 ఎకరాల భూమివున్నవారికి 40, 50 మేకలో, గొఱ్ఱెలోవుంటే వీటిని అమ్ముకొని ఇంకొక 4 ఎకరాలభూమిని సంపాదించుకోడానికి ప్రయ త్నిస్తున్నారు కాని, మేకలను, గొఱ్ఱెలనుపెంచి అభివృద్ధిచేసేస్థితిలో లేరు

ఇది రాజకీయ సమస్యకాదు తెలంగాణలో ఆర్థిక పరిమాణదశలో అనేక మార్పులు వస్తున్నాయి ఇటువంటి సమయంలో ప్రభుత్వం బంచరాయి సమ స్యను పట్టుకొని ప్రేలాడడం మంచిదికాదు బంచరాయిపేరిట ఒకచోట రిజ ర్వేషను, ఇంకొకపేరుతో ఇంకొక రిజర్వేషను, గైరానుపేరుతో ఇంకొక రిజ ర్వేషను పెడుతున్నారు 10% అనే సమస్యకూడ లేకుండ reservations పెడు తున్నారు కాని, ఇప్పుడున్న వాస్తవిక పరిస్థితులను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం ఆలోచించవలసియున్నది లేకపోతే చాలచిక్కులు వస్తాయి ఈసమస్య పరి ష్కారం కావడానికి అవకాశం దొరకదు ఇప్పుడు గ్రామాలలోవున్న కబ్జా దారులను తొలగించడానికి ప్రభుత్వం పూనుకున్నట్లయితే అశాంతికరమైన పరి స్థితులు వస్తాయి గ్రామాలలోని ప్రజలలో వర్గాలేర్పడి వారిమధ్య తగవులు ప్రారంభం అవుతాయి ఈ సమస్యను జాగ్రత్తగా ఆలోచించాలి కాబట్టి కబ్జా దారులను తొలగించడానికి పూనుకోవద్దని నేను మరొకసారి విజ్ఞప్తి చేస్తు న్నాను బంచరాయిపేరుతో భూములుంటే ఉండనివ్వాలికాని కబ్జాదారులను తొలగించడం న్యాయంకాదు ఇది ఆహారసమస్యనుకూడ లేవదీస్తుంది అంతే గాక, తెలంగాణాలో వస్తున్న పరిణామ కార్యక్రమాన్ని వెనుకకుత్రిప్పడం అసాధ్యమయిన పని కాబట్టి బంచరాయిసమస్యను తీవ్రంగా ఆలోచించి సరైననిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను

ఇంకా అనేక యితర సమస్యలనుగురించి చాలమందిసభ్యులు చెప్పారు. వరంగల్ జిల్లాలో పెద్ద పెద్ద చెరువులున్నాయి. అడవిప్రాంతంకూడ ఉన్నది. అక్కడి పరిస్థితులనుగురించి కనకరత్నమ్మగారు చెప్పినారు అక్కడిభూములను

తరిభూమిఅయితే 5 ఎకరాలు, కుష్కీభూమి అయితే 10, 15 ఎకరాల వరకు రైతులకు ఇవ్వడం జరిగింది ఇకముందు ఇవ్వాలంటేకూడ అక్కడ కుష్కీభూములు యింకావున్నాయి ఇదివరకు ఇచ్చిన భూములకు పట్టాలు ఇవ్వలేదు ప్రభుత్వం యొక్క అనుమతితో కొంతమంది వ్యవసాయం చేస్తున్నారు ప్రభుత్వం assign చేసింది ఇప్పుడు ఆభూములలోవున్న రైతులను తొలగించవద్దని మనవి చేస్తున్నాను Joint families చేస్తున్న భూములను అట్లాగే ఉంచాలి వారు కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో ఉంటారు కనుక ఇతర ప్రాంతాలలో పెట్టే maximum limit కు, వరంగల్‌లో నిర్ణయించే maximum limit కు తేడా ఉంచవలసి వుంటుంది దీనిని అమలుచేయడంలో ప్రతిరెవిన్యూ ఫిర్కాకు లేక తాలూకాకు అన్నిపార్టీలతో కూడిన కమిటీని వేయడం చాల అవసరం, ఇదివరకు ఫిర్కాలెవెల్‌లో కమిటీలను వేశారు. అవి కొన్నిచోట్ల పనిచేశాయి కాని కొన్నికొన్ని కోట్ల ఆకమిటీలు political parties తో నిండివుండడంవల్ల సరిగా పనిచేయలేదు, చిక్కులు వచ్చాయి సమస్యలు పరిష్కారం కాలేదు ఇప్పుడు కొన్నిప్రాంతాలలో M L As లేకపోయినా ఒక్కొక్కచోట కమ్యూనిస్టులు ఎక్కువమంది, మరికొన్నిచోట్ల కాంగ్రెసువారు ఎక్కువమంది ఉంటారు కాబట్టి యీ సమస్య త్వరగా పరిష్కారం కావాలంటే political party basis పైన కమిటీలనువేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి ఇది చక్కటిపద్ధతి కాబట్టి, ప్రభుత్వం అంగీకరించి కమిటీలను త్వరగా నియమించాలని కోరుతున్నాను

శ్రీ కె పున్నయ్య (చీపురుపల్లి - రిజర్వుడు) అధ్యక్షా, రూల్సులోని ఒక్కొక్క విషయాన్నే నేను చర్చించదలచుకున్నాను

మొట్టమొదట ఎటువంటి భూములు యివ్వడానికి వీలులేదో తెలియజేశారు ఇందులో grazing lands, porambokes, tank beds, fore-shore మొదలైనవాటిలో pasturage కూడ include చేసిఉన్నారు నేనిప్పుడు ప్రధానంగా pasturage and tank beds గురించి చెప్పదలచుకున్నాను

Tank-beds లో నిజంగా వ్యవసాయానికి ఉపయోగపడేవి ఏమైనా వుంటే, వాటిని prohibit చేయవచ్చు తరువాత abonded tank-beds అని ఋజువు అయినప్పుడే వాటిని assign చేయాలని కోరుతున్నాను ఈవిషయమై పరిశీలించేందుకు అధికార్లను నియోగించవలెను బంజరుభూముల పంపకం విషయంలో ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతిబిల్లులోను ఏదో ఒకమూల అనవసరమైన ఒక provision ఉంటుంది దానివలన మొత్తం కార్యక్రమం దెబ్బతినే అవకాశం ఉంటుంది దీనివలన మనం ఆశించిన ఫలితాలు కలగకపోవడం జరుగుతుంది

ఈ బిల్లులో 'pasturage' అనేమాట వున్నది ఇట్టి భూములు యిచ్చేప్పుడు కొన్ని అభ్యంతరాలు వచ్చే అవకాశముంది ఇంతకుముందు శ్రీ కూర్మయ్యగారు పేదలకు భూములు పంచే సమస్య ఎందుకు యింకా అపరిష్కృతంగా వుందో తెలియజేశారు వాస్తవంగా జరుగుతున్నది అదే స్థానికంగా ఉండే కరణాలు, మునసబులు మొదలైన అధికార్లు కలహాలు, కక్షలు పెట్టుకొని పేదలు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికి స్థలాలు దొరకకుండా చేస్తుంటారు శ్రీ కోటిరెడ్డిగారు 'బంజరుభూములు ఆక్రమించుకున్న కూలివాండ్లే రైతులకంటే మేలుగాఉన్నారు కాబట్టి రైతులకే ముందు భూములు ఉండాలి సాధారణంగా వ్యవసాయంవలన యీనాడు గిట్టుబాటు కావడంలేదు భూమిపై ఆధారపడి వుండేవారికి యీవిధంగా ఒకఎకరం, రెండెకరాలు ఏర్పాటు చేయడంవలన వారికి ఎక్కువ లాభంవుండదు ఇంకా ఎక్కువగా ఏర్పాటుచేస్తే వారి ఆర్థిక సౌష్టవము పెరుగుతుంది' అనేవిధంగా వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. వారియొక్క అభిప్రాయాలు వారికి ఉండవచ్చుననుకోండి అయితే భూసంస్కరణలపేరుతో పేదవారికి ఎంతభూమిని పంచగలమో ఇంకా తెలియడం లేదనుకోండి కనీసం బంజరు భూములైనా పేదవారికి పంచడానికి ప్రభుత్వం పూనుకోవాలి బంజరు భూముల విషయంలో అనేకమందికి అనేక భేదాభిప్రాయాలున్నాయి అభ్యంతరాలు తెలుపుతూ, పశుగ్రాసం కొరకు అనేక దరఖాస్తులు తప్పకుండా వస్తాయి వీటి పంపకం విషయంలో, కలెక్టరు లెవెల్‌లో ఫర్వాలేదు స్థానికంగావుండే రెవిన్యూ యినస్పెక్టర్సు, తహసిల్దార్లు ఎల్లప్పుడు కొన్ని interests కలిగివుంటారు వీరని గమనించడం చాలా అవసరం పెద్దపెద్ద భూ ఖామందులు అనేక అభ్యంతరాలు తెలుపుతూ వుంటారు ఉద్యోగులు వారితో లాలూచీపడి వ్యవహరించే సంఘటనలు అనేకముంటాయి అందువలన పేద హరిజనులకు భూములు దొరకవు

తరువాత $\frac{1}{10}$ of the area reserve చేయాలని చెబుతున్నారు ఒక గ్రామంలో 500 ఎకరాలు సాగుచేస్తున్న భూమి వుండవచ్చు అక్కడనే 50 ఎకరాల బంజరుభూమి వుండవచ్చు $\frac{1}{10}$ of the total area అంటే 50 ఎకరాలు ఈ pasturage క్రింద వుంటుంది అయితే స్థానికంగావుండే పేద హరిజనులకు యీ G O ప్రకారం ఆభూమి లభించదే? భూమి లభించకుండుటకు అనేక అభ్యంతరాలు తెలుపుతూ దరఖాస్తులు వస్తాయి వందల ఎకరాలు గలిగిన పెద్ద భూస్వాములు అనేకమంది ఉన్నారు వారికివున్న భూమిలోని అయిదారెకరాలు పశుగ్రాసం కొరకు వదిలిపెట్టించండి (Interruption) అందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయండి పశుగ్రాసం పేరుతో పేద ప్రజలకు భూమి

లక్షించకుండా చేయడం న్యాయంకాదు ఈ విషయాన్ని తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను

ఇప్పుడు estate taken over areas లో కొన్ని భూములు లీజుకు యివ్వడం జరిగింది ఈ బంజరు భూములకు పట్టాలు యివ్వడం జరగలేదు లీజుకు యివ్వడానికిమాత్రం ఏర్పాట్లు జరిగినవి ఇదివరకు పాత G O ల ప్రకారం 3 ఎకరాల వరకు లీజుకు యివ్వవచ్చు ఇప్పుడు దానిని ఒక ఎకరానికి తగ్గించారు దీనివలన పేదరైతులు చాల నష్టపడతారు ఆ విధంగా కాకుండా ఈ సంఖ్యను పెంచి, భూమి అంతా సాగులోకి వచ్చేందుకు కొత్త విధానాన్ని అనుసరించాలని కోరుతున్నాను

శ్రీ కె కోటిరెడ్డి అధ్యక్షా, నేను చెప్పిన విషయాలను శ్రీ పున్నయ్య గారు misunderstand చేసుకున్నారు ఒక్క రైతులకే భూమిని యివ్వాలని నేను చెప్పలేదు భూమిలేని వారందరికీ యివ్వాలని చెప్పాను ఆ విధంగా యివ్వదలుచుకున్నప్పుడు ఒక ఎకరం, అర ఎకరం యివ్వడంవలన ఏ విధమైన ప్రయోజనం ఉండదు హెచ్చుగా యివ్వడంవలన వారికి మేలు వుంటుందని నేను తెలియజేశాను

శ్రీ బి కేశవరెడ్డి (ఘనాపూర్) అధ్యక్షా, ఈ రూల్సు విషయంలో నా అనుభవంలో కలిగిన రెండు మూడు విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకు రాదలచుకున్నాను వాటిని మంత్రిగారు సూచనలుగా తీసుకుంటారని ఆశిస్తున్నాను

పోరంబోకుల విషయమై తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన మిత్రులు చాలమంది చెప్పారు సాధారణంగా పోరంబోకులు ఖారిజ్ ఖాతాకు ఏ విధంగానూ తీసిపోవు ఇవి సాగుకు లాయకీ అయినవే గనుక వీటిని prohibitory list నుండి తీసివేయాలి అప్పుడే భూమి లేనివారికి భూమి దొరికే అవకాశం కలుగుతుంది

Tank-beds గురించి కూడ మిత్రులు చెప్పారు తెలంగాణా ప్రాంతానికి సంబంధించినంతవరకు ఈ tank-beds చాల అవకతవకగా ఉన్నాయి Tank లేనిచోట tank-bed భూమిగా నమోదు అయింది నీళ్లు అందనిచోటకూడ tank-bed గా వుంది చెరువుగట్టుకు వెనకభాగంలో కూడ tank-beds గా ఉన్నవి.

ఇవన్నీ settlement జరిగే రోజుల్లో ఆ settlement అధికార్లకు అక్కడ ఉన్న ప్రజలు యింతో, అంతో సమర్పించుకొని వాటిని ఆవిధంగా పెట్టించు

కొన్నట్లు తెలుస్తోంది నా నియోజకవర్గంలోని 1-2 గ్రామాలలో ఈ రకంగా 20-30 ఎకరాలు, ఆయకట్టు మధ్యన, Tank bedగా వ్యవహరించబడు తోంది ఈ విషయాలన్నీ మంత్రిగారు ఆలోచించి, కేవలం rules లో పొందు పరచడం మాత్రమే కాకుండా, Revenue Department కు సమగ్రంగా కొన్ని సూచనలను పంపించి, పైన చెప్పబడిన విధంగా ఉన్న tank beds అన్నింటిని తీసివేసి assignment కు అవకాశం కలిగించాలని కోరుతున్నాను కేవలం రెవిన్యూకి సంబంధించినదే కాకుండా P W D కి చెందిన tanks కూడా చాలా ఉన్నాయి కొన్ని రోజుల్లో కాకపోతే, కొద్ది సంవత్సరాలైనా ఈ tanks అన్నీ సమగ్రంగా సర్వేచేసి, నీళ్ళు ఎంతవరకు ఆగుతాయి ? ఎంత అవసరం ? ఎంత area ను tank bed గా నిర్ణయించాలి ? ఎంత తీసివేయాలనే విషయాలలో ఒక నిర్ణయానికి వచ్చి survey, assignment లు పూర్తి చేయించవలసిందిగా మనవి చేస్తున్నాను అట్లా చేయకపోతే tank bed కాని దానిని tank bed గా ఉంచడం జరుగుతుంది ప్రభుత్వం Assignment Rules ను గనుక ఈ విధంగానే జారీచేస్తే, వాటిని అమలు పరచడంలో అనేక చిక్కులు వస్తాయి చివరకు భూమి ఏమీ దొరక్కుండా పోతుంది

Prohibited list లో "foreshore of the tank bed" అని అన్నారు దీని విషయం నాకు సరిగా అర్థంకావడం లేదు

శ్రీ కె వెంకటరావు నీటిలో మునగకుండా tank bed లో భాగంగా ఉన్న దానిని 'ఫోర్ షోర్' అంటారు

శ్రీ బి కేశవరెడ్డి ప్రభుత్వం సర్వేచేయించి దానిని తీసివేయడం మంచి దని నేను భావిస్తున్నాను ఆవిధంగా చేసిననాడు ఈ tank-bed దున్నకూడ దని, ప్రజలకు ఇవ్వకూడదని ప్రభుత్వ ఉద్యోగులకు తెలుస్తుంది ఈ విధంగా ఈ సమస్య పరిష్కారమౌతుంది 1959 వ సంవత్సరాంతానికి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని మంత్రిగారు చెప్పినందుకు చాల సంతోషం తెలంగాణాలో ఏప్రిల్, మే, జూన్ నెలలలోకాని జమాబందీ ప్రారంభంకాదు ఈ జమాబందికి ముందే ఇక్కడ assignment అవుతుంది కాబట్టి ఇక్కడ ఇంకా 3-4 నెలల time ఉన్నది ఈలోపలనే సమగ్రమైన rules తీసుకొనివచ్చి, revenue officers కు సమగ్రంగా instructions ఇస్తే, జమాబందిలోనైనా వారు చేయడానికి వీలుంటుంది.

ఇక్కడవుండే నదులలో, కాల్వలలో విలువైన భూమి ఉంది వరదలు వచ్చి కొట్టుకొనిపోయే భూమికాదు అది రైతులు సేద్యంకూడ చేస్తున్నారు,

కొన్నిపుట్ల ధాన్యం పండుతోంది. వీటికి పట్టాలు ఇవ్వకుండా "తావాన్"ల రూపంలో కొన్నివందల రూపాయలకు వేలం పెట్టుతున్నారు ఇది రూల్సుకు వ్యతిరేకం, చాలా అన్యాయంకూడ జరుగుతోంది Rules కు వ్యతిరేకంగానే ఆ భూములు సాగుచేయబడుతున్నాయి కాబట్టి ఇప్పుడు సమగ్రమైన rules చేసే సందర్భంలో ఈ river-beds ను prohibited lists లో నుంచి తీసివేసి, పట్టాలు ఇవ్వడానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

బంచరాయి విషయంలో చాలామంది మాట్లాడారు 10% కంటె తక్కువ బంచరాయిఉన్న గ్రామాలు చాల ఉన్నాయి ఈ 10% కంటె తక్కువవున్న బంచరాయి గ్రామంలోవున్న వేలకొలది భూములమధ్య, ఏ మూలనో ఉండుటచే, పశువులకు, రైతులకు అంత ఉపయోగించటంలేదు ఊరుపేరుతో ఏ 8,10 మందికో తప్ప అవి ఉపయోగపడటంలేదు రైతులు, పశువులు వెళ్ళడానికి త్రోవలుకూడ లేనిచోట్ల బంచరాయిలు కేటాయిస్తే ప్రయోజనం ఏమీ ఉండదు ఈ పరిస్థితులలోనే వాటిని ఉంచి, 10% తక్కువ ఉన్నవాటిని భర్తీచేసి, assignment చేయాలనడంలో న్యాయమేమీ లేదు ఆవిధంగాచేస్తే ఇంక భూమి ఏమి మిగులుతుంది ? సమిష్టి ఉపయోగానికి పనికిరాకుండా ఉండి, 10% లోపల ఉన్న బంచరాయిలను ప్రభుత్వం ఏమాత్రం increase చేయకుండా, అన్ని భూములను పంచడానికి rules చేయాలని కోరుతున్నాను ఆవిధంగా చేయకపోతే, అన్ని prohibited lists యథాతథంగా ఉంచితే తెలంగాణాలో పంచడానికి ఒక్క ఎకరంకూడ దొరకదు

Rules ఏవిధంగా ఉన్నా, ప్రభుత్వ ఉద్యోగులకు గట్టి మందలింపులు, instructions ఇవ్వక తప్పదు. అనేక దరఖాస్తులు pending లో ఉన్నాయి గ్రామాలలోని మున్సబులు, కరణాలు తమకు ప్రేమగల వ్యక్తులకు, పార్టీలకు పక్షపాతం చూపిస్తారు కాని అన్ని పార్టీలకు న్యాయం చేయాలని చూడరు కాబట్టి పై అధికారులు తమ ఆఫీసులో కూర్చొని క్రిందివారి రిపోర్టులపై ఆధారపడి వ్యవహరిస్తే న్యాయం జరుగదు అనుభవజ్ఞులైన మంత్రిగారికి ఈ విషయాలు తెలియనివికావు కాబట్టి పైఉద్యోగస్థులు గిర్దావర్ (Revenue Inspector) రిపోర్టు మీద ఆధారపడకుండా, spot inspection చేసి, ఇరుపక్షాల వాదాలు విని న్యాయం చేయవలసిందిగా instructions పంపవలసిందని మంత్రిగారిని కోరుతూ నేను విరమిస్తున్నాను

శ్రీ పి వి రాజేశ్వరరావు (సిద్దిపేట) అధ్యక్షా ! రెవిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ rules తెలంగాణాప్రాంతానికి చాల ముఖ్యమైనవి ఈ రోజు ప్రతిగ్రామంలోనూ "లావాని" సమస్య చాలాకఠినంగా తయారయింది

దానిని దృష్టిలోపెట్టుకొని, తొందరగా ఈసమస్యలు పరిష్కారం కావాలనే ఆవేదనతో తేబడిన ఈ rules చాల అభివృద్ధికరంగా ఉన్నాయనిచెప్పి, వారిని నేను అభినందిస్తున్నాను వారు మనముందుపెట్టిన లెక్కలప్రకారం 15 లక్షల ఎకరాల భూమిఉన్నట్లు తెలుస్తోంది కానీ వాస్తవంగా ఆలోచిస్తే ఇంతభూమి తెలంగాణాలో పంపకానికిలేదని చెప్పవచ్చు

ఈ భూములలోకూడ పోరంబోకు, ఖారీజుఖాతాభూములు ఉన్నవి అయినప్పటికి అందులో ఉపయోగించేవి ఎన్ని, ఉపయోగించనివి ఎన్ని అనేది కూడ ఆలోచించాలి రాయి, రప్ప ఉండి, సేద్యానికి పనికిరానటువంటి భూములను తీసివేస్తే ఏకొద్దిభూములో సేద్యానికి అనువుగాఉన్నవి దొరుకుతాయి సమగ్రంగా విచారించి చూచినట్లయితే ఈభూమిఅంతా పెద్దవాళ్ళ చేతులలో కంటె, ధనికుల భూస్వాముల వశములోనే ఎక్కువగా ఉన్నవి అటువంటి భూస్వాముల చేతులలోనుంచి ఆభూములను తీసుకొని పేదప్రజానీకానికి పంచి పెట్టాలనే ఉద్దేశం బాగానేఉన్నది కాని ఒకఎకరం మాగాణి, 5 ఎకరాలు కుష్కీయిస్తామని అంటున్నారో, అదిమాత్రం సమంజసంగాలేదు ఈరూల్సును బట్టిచూస్తే, భూదాహం దూరంచేయాలనే కోరిక ఒక్కటే కనబడుతున్నది కాని వారు ఈభూములు తీసుకొన్నతరువాత ఎకనిమికల్‌గా వ్యవసాయం చేసుకొని, చక్కగా జీవించాలనే ఉద్దేశ్యంఉన్నట్లు ఎక్కడ కనుపించడంలేదు ఎందుచేతనంటె ఈభూములు సారవంతమైన భూములుకావు దీనిని సర్వేచేసి, సాగులోనికి తేవాలంటే అతను దీనికి కావలసినపైకం ఎక్కడనుంచి తేవాలి? 5 ఎకరాల కుష్కీసాగులోనికి తేవాలంటే దీనికి కావలసిన రిసోర్సెస్ ఎక్కడ నుంచి వస్తుంది ? దానికి కావలసిన capital తేవడం ఎంత కష్టమో ఒక్కసారి ఆలోచించండి, ఈ కొద్ది భూమిమీద cost of production పెట్టి వ్యవసాయం చేస్తారనే నమ్మకం ఎక్కడా కనిపించడంలేదు అందుచేత కనీసం 10, 15 ఎకరాలు అయినా ఒక్కొక్క కుటుంబానికి యివ్వాలి అలా యిచ్చినట్లయితే, అది సేద్యం చేయడానికి, దానిమీద పెట్టుబడి పెట్టుకోవడానికి, కుటుంబం పోషించుకోడానికి, అతనికి అవకాశం ఏర్పడుతుంది 3, 4 ఎకరాలు యిచ్చినట్లయితె, రెండు మూడు సంవత్సరాలు వ్యవసాయం చేసి మానివేయడమో, లేక అసలు అలా పడవేసిఉంచడమోకూడ జరుగుతుంది ఇటువంటికేసులు అనేకం మనం కళ్ళారాచూస్తున్నాము అంతేగాక ఏ భూములలో ఫలవృక్షాలు అయితే ఉన్నాయో వాటినికూడ ఆ భూమితో పాటు యిచ్చినట్లయితేనే అతనికి లాభకరంగా ఉంటుంది తాడిచెట్లు గాని, ఫలవృక్షాలు గాని వాటిని ప్రభుత్వం మినహాయించుకోకుండానే యివ్వాలి అలా యిస్తేనే ఆ భూములు సాగులోకి వచ్చే అవకాశం ఉంటుంది చాలమంది మిత్రులు పశువుల మేత కొరకై

సైరాను, బంచరాయి భూములను ఎందుకు ఉంచాలి అని విమర్శించారు నిజంగా వారికి గ్రామాల పరిస్థితులు తెలియవనే చెప్పవలసివస్తున్నది గ్రామాలలో పశువుల మేత కొరకు యిప్పుడే గొల్లవారు చాల బాధలు పడుతున్నారు అందుచేత తప్పకుండా 10% సైరాను, బంచరాయి భూములు పశువుల మేత కొరకు ఉంచాలి ఎంతవరకు మనదేశంలో పశుసంపద యింకా బాగుపడదో అంతవరకు వ్యవసాయాభివృద్ధి జరగనేరదని మనవిచేస్తున్నాను కొన్ని గ్రామాలలో పశువుల మేత కొరకు భూములు లేవు కొన్నికొన్ని గ్రామాలలో ఈ భూములను పటేల్, పట్వారీలు తమ భూముల మధ్య ఉంచుకొని, పశువులను రాకుండా చేయడం జరుగుతోంది ఇటువంటివాటిని చక్కజేయాలని కోరుతున్నాను ప్రతి గ్రామంలో కూడ బంచరాయి భూములను, పశువుల మెత కొరకు తప్పకుండా కేటాయించాలని కోరుతున్నాను

ఇక సోలాగుణమహాశిల మీద పట్టాలు యిచ్చే విషయం ఉన్నది ఇది భూస్వామి కబ్జాలో ఉన్నట్లయితే, దానికి మార్కెట్టు విలువ తహశీల్దారు నిర్ణయించాలని యిందులో చెప్పారు దీనివల్ల చాలా తగాదాలురావచ్చు పూర్వపు పద్ధతి ప్రకారం భూములకు మధ్యఉన్న భూములను, ఏ లిమిటేషన్ పెట్టకుండా, పది ఎకరాలు మట్టుకు పెట్టి, ల్యాండు రెవిన్యూలో 16 వంతు తీసుకొని, ఆ భూములను వారికి యిచ్చేటట్లు చూడాలి అలా కాకపోతే అవి వేస్టు అయిపోతాయని మనవి చేస్తున్నాను ప్రస్తుతం అసైన్మెంటు అధికారాలు అన్నీ తహశీల్దారుకు యివ్వబడ్డాయి ఆయన గిర్దావరు, (రెవిన్యూ ఇన్స్పెక్టరు) పట్వారి మీద ఆధారపడి అసైన్మెంటు వేస్తున్నారు దానివల్ల సరిగా న్యాయం జరగడంలేదు అందుచేత తహశీల్దారుతో పాటు కొంతమంది సాంఘిక కార్యకర్తలతో ఒక కమిటీ వేసి, ఈ వ్యవహారం పరిష్కరించేటట్లు చూడమని కోరుతున్నాను లేకపోతె ఈ లావునీ కమిటీలు ప్రతి ఫిర్కాకు వేసేబదులు, ప్రతి తాలూకాకు వేసి, పరిష్కరించేటట్లు చూస్తారని మనవి చేస్తున్నాను ఇందులో తహశీల్దారు ఒకనిర్ణయం ఏదైన చేసినట్లయితే దానిపై ఒకే అప్పీలు చేసుకొనే అధికారం ఉన్నది. అలాగాక రెండు అప్పీళ్ళు చేసుకునే అధికారం కలుగజేయవలెనని కోరుతున్నాను మొదటి అప్పీలు డెప్యూటీ కలెక్టరు దగ్గర అయితే రెండవ అప్పీలు కలెక్టరు దగ్గర, మొదటి అప్పీలు కలెక్టరు దగ్గర అయితే రెండవది రెవిన్యూబోర్డు దగ్గర, రివిజను దరఖాస్తు ప్రభుత్వం దగ్గర పెట్టుకునే వీలుండాలని సూచిస్తూ, యింతటితో విరమిస్తున్నాను

سری مادھو راؤ (Sri Madhava Rao, Jukal) — جناب صدر — آنریبل ریونیو منسٹر صاحب نے لینڈ اسائنمنٹ کے متعلق سے جو رولس لائے ہیں اس پر میں اون کا شکریہ ادا کرتا ہوں۔ مجھے امید ہے کہ کہ تلنگانہ کی بعض دیرینہ تکالیف اور معاشی مشکلات ان رولس کی وجہ سے دور ہو جائیں گی۔ ہمارے تلنگانہ میں پانچ قسم کی اراضیات ہیں ایک پرمپوک۔ دوسرے خارج کھاتہ۔ تیسرے گائران۔ چوتھے شکم تالاب اور پانچویں جنگلات۔ ان کے منجملہ تین قسم کی اراضیات پر رعایا کو زیادہ حقوق ہیں۔ یعنی پرمپوک خارج کھاتا اور گائران پر۔ خارج کھاتا سے متعلق تو گورنمنٹ نے مان لیا ہے۔ لیکن پرمپوک اور گائران پر کچھ پابندیاں عائد کی جا رہی ہیں۔ لیکن میں یہ عرض کرنا ضروری سمجھتا ہوں کہ سابقہ ریاست حیدرآباد میں پرمپوک اور گائران جیسی اراضیات کو گورنمنٹ پٹے پر نہیں دے سکتی تھی زمانہ قدیم میں اون پر کاشت ہونا نا ممکن تھا۔ اس وجہ سے گورنمنٹ نے ایسی اراضیات کو پرمپوک اور گائران کا نام دے کر سرکاری اراضیات قرار دیا تھا اور اپنے حسابات میں رکھا تھا۔ لیکن بعد میں جیسے جیسے زمانہ ترقی یافتہ ہوتا گیا ویسے ویسے رعایا ان اراضیات کے منجملہ کچھ اراضیات کو پٹے پر لیکر کاشت کرنے لگے۔ اس لئے میں یہ عرض کرونگا کہ پرمپوک اراضیات پر جو پابندی لگائی گئی ہے وہ بالکلیہ برخواست کردی جائے۔ پرمپوک اراضیات کو پٹے پر دینا مناسب ہے۔ البتہ ان اراضیات پر اگر درختان آبکاری کی کثیر تعداد ہو یعنی (۵) فیصد سے زائد ہو تو اس پر پابندی عائد کرنا چاہئے۔ اگر (۵) فیصد سے کم ہو تو پابندی نہیں رکھنا چاہئے۔ گائران سے متعلق میں یہ عرض کرونگا کہ گائران یقینی طور پر (۱۰) فیصد ہر موضع میں رکھنا چاہئے۔ اس کے علاوہ جو اراضی بچے اوس کو پٹے پر دینا چاہئے۔ اس کے بعد میں اب شکم تالاب کی اراضی سے متعلق کچھ عرض کرونگا۔ ہمارے تلنگانہ میں سابقہ سے ایسے تالاب موجود ہیں جن کا نام تو ریکارڈ میں ہے لیکن جو بالکل ناکارہ اور بےسود ہیں۔ بہت سے تالاب ایسے ہیں جن کی مرمت ارریگیشن ڈپارٹمنٹ ضروری نہیں سمجھتا۔ اس وجہ سے ایسے تمام تالابوں کی ایک لسٹ طلب کرلی جانا مناسب ہے کہ ایسے کونسے تالاب ہیں جن کو باقی رکھنا ارریگیشن ڈپارٹمنٹ ضروری سمجھتا ہے۔ اگر وہ تالاب ضروری ہیں تو میرا اوس سلسلہ میں کوئی اعتراض نہیں ہے۔ مگر ایسے تالاب جن کو ڈپارٹمنٹ غیر ضروری سمجھتا ہے وہاں کی شکم تالاب کی اراضی اور کنٹوں کی اراضی کو پٹے پر دینا چاہئے۔ ایسے اراضیات شکم تالاب خاص کر نہر نظام ساگر کے تحت ہیں۔ وہاں شکم تالاب کا رقبہ (۵۰) ایکڑ ہے اور (۲۵) ایکڑ تحت کا رقبہ راست نہر سے سیراب ہوسکتا ہے۔ میں سمجھتا ہوں کہ ایسے تالابوں کو شکم تالاب کی حیثیت سے رکھنے کی ضرورت نہیں ہے چنانچہ جن تالابوں کو ڈپارٹمنٹ غیر ضروری سمجھتا ہے اون کو پٹے پر دینا

چاہئیے جنگلات سے متعلق میں یہ عرض کرونگا کہ بہت ساری آراضیات
محصورہ اور غیر محصورہ کے نام سے موجود ہیں لیکن حقیقت میں وہاں پر کوئی
جنگل موجود نہیں ہے۔ بعض بعض مقامات ایسے ہیں کہ وہاں پر درخت نہیں ہے
اور رعایا کاشت بھی کر رہی ہے۔ ان آراضیات کی بھی جانچ کیجائے اور جو
آراضیات جنگلات کے تحت نہیں آسکتے ہوں اون کو بھی پٹے پر دینا چاہئیے۔
آراضیات کی تقسیم کے سلسلہ میں جو معیار رکھا گیا ہے کہ ایک ایکڑ تری ۱
پانچ ایکڑ خشکی میں سمجھتا ہوں کہ یہ بہت کم ہے۔ اسطرح تقسیم کرنے کے
باوجود ساری رعایا کو زمین نہیں مل سکتی نہ شکایت دور ہو سکتی ہے
میرا خیال یہ ہے کہ کم از کم ایک خاندان کے لئے تین ایکڑ تری یا (۵۱) ایکڑ
خشکی دیجائے تاکہ ناگر رکھ کر زراعت کی جاسکے۔ ورنہ یہ ہوگا کہ وہ
آراضی کسی کو فروخت کر دینگے اور اوس سے مقصد نہیں ہوینگے۔ اس لئے
ہر خاندان کو تین ایکڑ تری یا پندرہ ایکڑ خشکی دینا چاہئیے۔ رولس میں یہ
شرائط رکھی گئی ہیں کہ اگر تین سال کے اندر آراضی ڈولپ نہ کرے تو
واپس لی جائیگی اور (۱۰) سال کے اندر کسی دوسرے کو فروخت نہ کیجائیگی۔
میرا خیال ہے کہ غریب لوگ غربت کے نام پر گورنمنٹ سے زمین حاصل کرتے
ہیں لیکن پھر چوری کے تحت دوسروں کو فروخت کر دیتے ہیں۔ اس لئے ان
پر پابندی عائد کرنا چاہئیے۔ دو شرائط جو یہاں رکھے گئے ہیں کہ اگر تین
سال کے اندر ڈولپ نہ کرے یا ۱۰سال کے اندر کسی دوسرے کو فروخت کردے
تو پٹہ کانسل کر دیا جائیگا اور جسکے جو ن وہ آراضی فروخت ہوتی ہے
اوسکو بھی اس سے محروم کیا جائیگا۔ یہ ٹھیک ہے۔ میرا خیال ہے کہ ایسے
لوگوں کو زمین دیجائے جو غریب ہوں اور خود سے کاشت کرتے ہوں۔ اس
سلسلہ میں میرا مشورہ یہہ ہے کہ مقامی ایم۔ ایل۔ اے، گاؤں کے سرپنچ
اور تحصیلدار ان دو تین آدمیوں کی ایک کمیٹی مقرر کیجائے تاکہ یہ کمیٹی اون
کی غربت کی تصدیق کرسکے۔ جب یہہ لوگ سرٹیفائی کریں تو پٹہ دیا جائے۔ اور
ڈپٹی کلاکٹر کو پٹہ منظور کرنے کا اختیار دیا جائے جو تحصیلدار کی غربت کی
تصدیق اور رائے پر غور کریگا۔ اور پھر قطعی طور پر منظوری دیگا۔ اور
مرافعہ کا اختیار کلکٹر یا ریونیو بورڈ کو دیا جائے۔ ان چند خیالات کے ساتھ
میں اپنی تقریر کو ختم کرتا ہوں۔

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) అధ్యక్షా, ఈ రూల్సు క్రొత్తగా తెచ్చారు ఇవిమాత్రం ఎంతవరకు నికరము అని నా అనుమానం మద్రాసునుంచి కర్నూలు మీదుగా హైదరాబాదు వరకు మనం ప్రయాణం చేసేసరికి ఎన్నోమార్పులు వచ్చాయి. చివరకు ఆంధ్రరాష్ట్రంలో ఒకనిర్ణయానికి వచ్చాము

(*Mr Speaker occupied the Chair*)

5 ఎకరాలు మాగాణికాని 10 ఎకరాలు మెట్టకాని ఇవ్వాలని ఒక అభిప్రాయం వచ్చింది తరువాత 2½ ఎకరాలు మాగాణి 5 ఎకరాలు మెట్ట అనే అభిప్రాయం ఒకటి వచ్చింది అప్పట్లో మంత్రిగా ఉన్న విశ్వనాథంగారు కొన్ని అంకెలను ఇచ్చారు

	Acres
Extent of Government land under the occupation of sivaijamadars and which can be assigned to landless poor without any objections	4,06,862
Extent of Government land under the occupation of the encroachers and which can be made available to landless poor	2,61,471
Extent of Government land in blocks which can be made available to landless persons	6,95,518

మొత్తంమీద 13,43 853 ఎకరాలు ఇవ్వడానికి వీలున్నది అని చెప్పారు ఈరోజున మంత్రిగారు చెబుతూ ఒకలెక్క చెప్పారు దాదాపు 3 లక్షల ఎకరాలు ఈమధ్యన assign చేశామని, ఇంకా 12 లక్షల ఎకరాలున్నాయని చెప్పారు ఇది ఇట్లా ఉండగా 10% భూములు grazing lands కోసము ఉంచాలని అన్నారు ఇందాక కేశవరెడ్డిగారు చెప్పింది చాల clear గా ఉంది Grazing lands అనేవి గ్రామానికి ఎక్కడో మూలఉంటాయి దానినిబంజరుగా ఉంచుతాము ఊరికంతకు మొత్తంగా ఉంటుంది కాబట్టి ఊరిలో జనం ఎవరూ వాడుకోకూడదని అన్నప్పటికి పెద్ద భూస్వాములు కలుపుకోడానికి మాత్రం వీలుంటుంది ఏ బీదవాడైనా వాడుకుంటుంటే ఇది ఊరిమొత్తానికి చెందినభూమి అని అతనిమీద ఒత్తిడితెచ్చి అతనిని వెళ్ళగొట్టడంలో మిగతా పెద్దలందరూ సాయపడతారు దానికి అభ్యంతరం ఏమీలేదు వారికి సాయపడడంలో ప్రభుత్వానికి కూడ అభ్యంతరంలేదు

శ్రీ కె వెంకటరావు ప్రభుత్వమూపోయి, అవతలగ్రామస్థులూ పోయి, అంతమందిపోతే మనం ఒక్కరమే ఉంటాము—వారికి స్వాధీనం చేయకుండా ఉండడానికి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిజమే దానికి కారణం social structure కళా వెంకటరావుగారు అక్కడకువెళ్ళి ఇప్పించినా ఊరిపెద్దలందరు వచ్చి చాల అన్యాయం, మాలవాడో మాదిగవాడో అన్యాయంగా ఆక్ర

మించుకున్నాడు అంటే, నిజమేమోననుకుని తాసిల్దారుగారిని ఏమిటో విచారించాలని అంటారు ప్రమాదం వచ్చిందే, నేను ఏదో చేద్దాంఅనుకున్నా లాభం లేదు, నాఉద్యోగానికే దెబ్బతగిలేట్లా ఉన్నదని ఆతాసిల్దారు ఆయనకి స్తేనే బాగా ఉంటుందని వ్రాసిపోతాడు. లేకపోతే ఉద్యోగం పోవడానికైనా సిద్ధపడాలి 10% భూములు grazing lands గా ఉండాలని అన్నారు ఇదివరలోనే నిర్ణయించిన భూమికాకుండా, ఇప్పుడు లాయికీ అయిన భూములలోనుంచి కూడా ఇవ్వాలని అర్థం అనుకుంటాను గ్రామంలో మొత్తం భూములలో 10% ఇవ్వాలా, లేక ఇపుడు assignment కు వీలుగాఉన్న భూములలో 10% ఇవ్వాలా అనే విషయం ఉన్నది గ్రామం మొత్తం భూములలో 10% grazing కు ఇవ్వాలనే ఉద్దేశం అని నేను అనుకుంటాను నాది పొరపాటు అయితే మంత్రిగారు దిద్దాలి లేకపోతే గ్రామం మొత్తంమీద 10% అనుకుని లెక్కలు చెబుతాను Percentage of the total area-cultivable waste land వివిధ జిల్లాలలో ఎట్లా ఉన్నదో చెబుతాను శ్రీకాకుళంజిల్లాలో 8 7%, విశాఖపట్నం జిల్లాలో 2 2%, తూర్పు గోదావరిజిల్లాలో 11 1%, పశ్చిమ గోదావరిజిల్లాలో 11 8% కృష్ణాజిల్లాలో 2 9%, గుంటూరుజిల్లాలో 3%, నెల్లూరుజిల్లాలో 4.3%, కర్నూలుజిల్లాలో 8 1% అనంతపురంజిల్లాలో 8 9%, కడపజిల్లాలో 17 4%, చిత్తూరుజిల్లాలో 9 7%—ఆంధ్రజిల్లాలన్నింటికి కలిపి మొత్తంమీద .8% ఉన్నది మొత్తం భూములలో 10% grazing lands గా ఉండాలని అన్నట్లయితే, ఇప్పుడు ఉన్న waste land అంతా grazing క్రింద నే ఉంచవలసిన అవసరం కలుగుతుంది ఇది ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన లెక్కలనుబట్టి clear గా కనిపిస్తోంది ఈ సిద్ధాంతం ప్రకారమే చేయదలచుకుంటే assignment rules ను రెండురోజులు బాధపడి చర్చించవలసిన అవసరమే లేదు ఇపుడు assign చేసే భూములలో 10% అంటే మరొక ఆలోచన ఏమైనా ఉంటుందేమోనని నాకు అనుమానంగా ఉన్నది మంత్రిగారు clarify చేస్తే బాగుంటుంది

శ్రీ కె వెంకటరావు ఏదో ఒక బాధపడకుండా ఉండడం కష్టం కొంత బాధపడడం మంచిదే గైరాన్ land అనే conception తెలంగాణాలోఉన్నది దానినిగురించి వారు చర్చిస్తున్నారు దానిని గోపాలకృష్ణయ్యగారు నెత్తిమీద పెట్టుకుని అసలే ఏమీలేదని అవతల చివరకు వెడితేనే కాని కొంచెం తీరుబడి ఉండేవారికి కాలక్షేపం కాదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేను పొరపాటు పడడంలేదు. ప్రభుత్వం దగ్గరనుంచి తాలూకా తాసిల్దారులకు ఆర్డర్లు వచ్చాయి ప్రతిగ్రామంలోను 10% area ను reserve area గా ఉంచాలని అందులో ఎవరైనా సాగుచేసుకుంటుంటే ఈరోజునే ఖాళీచేయవలసిన అవసరం లేకపోయినా నిర్ణయంఅయిన

తరువాత వెళ్ళగొట్టవలసివస్తే వెళ్ళగొట్టాలని ఆర్డర్లు వచ్చాయి ప్రదేశ్‌లో ఉన్నట్లే, తెలంగాణాలో లేకుండా, ఇదివరకటి ఆంధ్రప్రాంతంలోనే ఉన్నాను ఆజిల్లాలలో అందరికి ఆర్డర్లువచ్చాయి అదికాదని మంత్రిగారంటే క్షమార్పణ చెబుతాను

మిస్టర్ స్పీకర్ ప్రతిదానికి మంత్రిగారు అవునో, కాదో చెప్పాలంటే సాధ్యం కాదు మీరు చెప్పేది ఏదో చెప్పండి తరువాత మంత్రిగారు ఒకేసారి జవాబు చెబుతారు ప్రతి point మీరు విడిగా అడగడం, వారు చెప్పడం అంటే కాదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇన్నాళ్ళనుంచి భూములు ఇస్తున్నామని చెపుతున్నారుకాని ఇవ్వడములేదు ప్రభుత్వంమీద ఒత్తిడివుంది భూదాన సమస్య ఒకటివుంది భూదానముగా లభించిన భూములు పంచిపెడుతున్నారు గవర్నమెంటువద్దనున్న భూములు ఎందుకు పంచిపెట్టుటలేదు అన్న సమస్య వుంది వినోబాజీ ప్రతితడవ ఇదే ప్రశ్న వేస్తున్నారు ఇంకొక సమస్య వచ్చింది ceiling పెట్టడానికి మన ప్రభుత్వము ప్రయత్నించుచున్నది. ఈ ceiling క్రిందకు వచ్చేవారు అంతా ముందు మామీద ఎందుకు ceiling తీసుకొని వస్తారు? మీవద్ద కావలసినంత భూమి వుంది, దానిని పంచిపెట్టమని వారు అంటున్నారు మీ భూములు ఇవ్వకుండా మా భూములు ముట్టుకొనడానికి వీలులేదంటున్నారు వారి argument ను meet చేయడానికి వెంటనే జరుపుతామని అంటున్నారు క్రితము సంవత్సరము assigned land అంతా చేస్తామన్నారు చాల సంతోషమే ఈవేళ వున్న భూముల పంపకములో చాల అవకతవకలు వున్నవి దీనిలో కొన్ని divisions చెప్పారు పాటిమట్టి బాగా వుండి అమ్ముకునేందుకు ప్రయత్నించకోరితే వారికి assignment యిచ్చివేశారు కాని ఈవేళ పాటిమట్టి క్రింద అడగడానికి వీలులేదని అంటున్నారు. ప్రభుత్వపు policy లో ఒకనాటినుంచి ఒకనాటికి మార్పులు వస్తూవున్నవి. ఆంధ్ర ప్రాంతంలో కొన్ని waste lands వున్నవి కొన్ని assessed, కొన్ని unassessed lands వున్నవి Assessed విషయము తేలిపోతున్నది కాని uassessed విషయము ఎవ్వరికీ తెలియడములేదు అక్కడ వున్నవారికి దగ్గరగావుండి, సంబంధమువుంటే ముట్టుకొనడానికి ఇబ్బందిలేదు శివాయిజమాదారులు వున్నారు వారికి 40 సెంట్ల భూమివరకు యివ్వడానికి అవకాశమిచ్చామన్నారు శివాయిజమాదారులు మొత్తమంతా ఇదివరకే స్వాధీనపరచుకొని వున్నారు వీటిలో రెండు రకాలు వున్నవి కొన్నాళ్ళు బీదలు సాగుచేసు

కొన్ని భూములు, ప్రక్కనున్న రైతులు ఆక్రమించుకొన్న భూములు ఉన్నవి అనంతపురంజిల్లాలో ఒకరు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని స్వంతభూమి క్రింద చేసుకొని కౌలుకు ఇచ్చుకుంటూ కౌలు వసూలు చేసుకుంటున్నారు కౌలు ఇవ్వకపోతే కోర్టులకు వెడుతున్నారు అది ప్రభుత్వభూమి అని వారికి తెలుసు, మనకు తెలుసు ఆ భూముల సంగతి ఏమి ఆలోచిస్తున్నారో చెప్ప లేదు వారికి కావాలన్న 4 ఎకరాలు వారికి ఇవ్వవచ్చునని దీనిలో చూపిస్తు న్నారు మాగాణి 40 సెంట్లు, మిగిలినది మెట్ట ఇవ్వవచ్చునని అంటున్నారు ఈ విధముగా యిచ్చినట్లయితే రాగలిగిన భూమి ఏమీలేదు ఒక విధానము అవలంబిస్తునట్లు ఎక్కడా లేదు. బీదల చేతులలోవున్న పొలాలు తీసుకొనడానికి ప్రభుత్వము ఈ rules చేయుచున్నది కాని ఇదివరకు ఇచ్చిన వారికి అట్లానే వుంచి కొత్తగా ఇవ్వబోవువారికి యీ rules ను apply చేయడము మంచిది పోరంబోకులు వున్నవి పోరంబోకులంటే ఏమి? రోడ్లు, డొంకలు అన్ని దున్నివేసి దారులులేకుండా చేసి నష్టము కలుగచేయమని ఒక వ్యక్తికి లాభమువస్తే మాత్రము చేయమని నేను చెప్పను పోరంబోకు లన్నవాటిని వారు ముట్టుకొంటున్నట్టు ఎక్కడా లేదు పెద్దరైతు సాగుచేసు కొంటూ వుంటే అది పోరంబోకుకాదు బీదవారు మధ్యలోనికిపోయి సాగు చేసుకొంటే ఎట్లా సాగు చేసుకొంటావు? అని object చేసి వారివద్దనుంచి లాగివేస్తున్నారు ఈ విధముగా బీదవారికి అన్యాయము జరుగుచున్నది Rules మాత్రము బాగానే వుంటాయి కాని ఆచరణలో మాత్రము అది అమలు జరుగుటలేదు

మిస్టర్ స్పీకర్ మీరు మాట్లాడుతున్నది rules ను గురించేకదా !

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య Rules గురించే మాట్లాడుతున్నది దానిలో ఒక complication వుంది

మిస్టర్ స్పీకర్ Complication తరువాతమాట

శ్రీ కె వెంకటరావు మా మిత్రునికి human touch వుంటోందా? అని అడుగుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నాకు human touch లేకపోతే human being గా వుండేవాణ్ణేకాదు నాలో human touch వుందని నా విశ్వాసం నేను వారిని human outlook తో పని చేయాలని కోరుతున్నాను ఒక ఎకరం మాగాణి 5 ఎకరాలు మెట్ట అంటున్నారు కాని అది చాలదు కనుక 2 ఎకరాలు మాగాణి, 5 ఎకరాలు మెట్ట ఇవ్వవలయును. ఏవిధంగా ఇవ్వడము అన్న దానిమీద ప్రభుత్వముతో అంగీకరిస్తున్నాను ఒకరికి ఇచ్చివేయడము కాకుండా

co-operative scheme క్రింద యివ్వాలని నా మనవి. Tenant Co-operative Societies అని వున్నవి పెద్దరైతులు వచ్చి ప్రభుత్వముతో మాట్లాడి మా వూరి వారికి ఇవ్వకపోతె యిబ్బంది పడిపోతాడు అంటారు పేరు వీరిది, నోరు వారిది మాదిరిగా అయిపోతుంది దానిని ప్రత్యేకముగా వ్యతిరేకించవలయును Co operative societies ఇచ్చినంతమాత్రాన చాలదు వ్యక్తిగతముగా పంట పండించిన దానికన్న సహకార జీవితంవల్ల ఎక్కువ లాభమును పొందవచ్చును ఈ rules లో పెద్ద మార్పులు కనపడడము లేదు 10 percent భూమి reserve చేస్తామన్నది చాల ప్రమాదమైన పరిస్థితి అని చెప్పక తప్పదు ఈ పద్ధతిని ప్రభుత్వం పూర్తిగా విరమించుకొనాలని చెబుతున్నాను చెరువులు ఉపయోగములో లేకుండా వున్నపుడు ఆ భూమిని పేదలకు యివ్వవలయును పెద్ద భూస్వాములు ఆ భూమిని స్వాధీనము చేసుకొనడానికి ప్రయత్నించుచూ ఉంటారు అందుచే ఆ భూమిని పేదలకు యిచ్చినా సరే లేక ఆ చెరువును త్రవ్వించడానికైనసరే ప్రయత్నించవలయునని నా మనవి

శ్రీ ఇ బసప్ప (మత్తిల్ - రిజర్వుడు) ఈ rules లో మార్పుచేయడానికి రెండు కారణాలు ఉన్నవి గస్తీలు అట్లావుంచి పశువులకు మేత కల్పించడమా లేక మనుష్యులకు ముందు ఆహారము కల్పించడమా అన్న ప్రశ్న మనము ఆలోచించవలసివున్నది పశువులకు ఏదైన భూమిని reserve చేద్దామనుకొంటే దీనికొరకు ఒకస్కీమును ఏర్పాటుచేస్తే బాగుంటుంది ఒక ప్రక్కన అధికాహారోత్పత్తికి ప్రచారముచేస్తూ, రైతులకు loans, grants ఇస్తూ వారినుంచి ఈ గైరాను భూములను తీసుకొనడము న్యాయముకాదు ప్రభుత్వ స్వాధీనములో 4 రకాల భూములున్నవి పోరంబోకు, ఖారిజ్ ఖాతా, గైరాను, బంచరాయి భూములు పశువుల మేతకొరకు కొంత కేటాయించుతున్నట్లు దీనివలన తేటపడుతున్నది వీటిని హరిజనులకు ఇవ్వాలని ఒక ఏర్పాటువుంది ఖారిజ్ ఖాతా, గైరాను, పోరంబోకు భూములు లక్షల ఎకరములు వున్నట్లు మంత్రిగారు మనసభముందు సెలవిచ్చారు

ఖారిజ్ ఖాతా, గైరాన్, పోరంబోకు—మొత్తంగా ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న భూమిని పశువుల మేతకొరకు రిజర్వు చేస్తున్నట్లు కనబడుతున్నది ఈ భూమిని హరిజనులకుగాని, బీద ప్రజానీకానికిగాని యిచ్చే ధోరణి కనపడదు మొత్తంగా ఈ భూమిని హరిజనులకు, బీదప్రజానీకానికి, యితర వెనుకబడ్డ వర్గానికి యివ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొనవలెనని నేను సలహా యిస్తున్నాను టాంక్ బెడ్స్‌కూడ రిజర్వుచేసి పెట్టారు ఊరికి దగ్గరఉన్న (గౌటాన్) భూమినికూడ రిజర్వుచేసి పెట్టారు. ఇక హరిజనులకు మిగిలే భూమి

ఏమి ఉన్నది ? పబ్లిక్ పర్పస్ కొరకు రిజర్వు చేసిన భూమి ఉన్నది స్కూల్సు కొరకు, పంచాయతీబోర్డు హాల్సు కొరకు, గార్డెన్సు కొరకు, ఊరికి దగ్గర గౌటన్ భూములు యివన్నీ ఉన్నవి అక్కడవ్యవసాయము చేయుటకు వీలు లేదు ఊరికి ఒకటి రెండు మైళ్ళ దూరముగాఉన్న భూమిలోనే వ్యవసాయము చేయుటకు వీలు అవుతుంది అయితే పశువుల మేతకొరకు ఎటువంటి రిజర్వేషన్ చేయకపోతే వాటి రక్షణ ఎలా అనే ప్రశ్న ఒకటి రావచ్చును కాని కుక్కలు మాదిరిగా ఎవరూ పోషించకుండ పశువులు విచ్చలవిడిగా తిరుగుట లేదు ఎద్దుగాని, దున్నగాని, బర్రెగాని, ఆవుగాని—వాటి యజమాని పోషణ క్రింద ఉంటాయి యజమాని ఎవరు ఉంటారో వారే వాటిని పోషిస్తుంటారు వాటికి వేరే రిజర్వు భూమి కావాలని, అటువంటి గైరాన్ మొదలైన రిజర్వు భూములలో గడ్డిమేసి పోషింపబడాలంటే సాధ్యంకానిమాట ఆవిధంగా పశువులు రక్షించబడవు వాటికి తగిన పోషణ వ్యవస్థ వాటియొక్క యజమాని ఏర్పాటు చేసుకుంటేనే అవి రక్షింపబడుతున్నవిగాని పెదిమలకుకూడా అంటని గైరాని భూములలోని గడ్డినితిని అవి రక్షింప బడుటలేదు రాజేశ్వరరావుగారు కూడ గైరాన్‌భూమి 10% ఉంచాలని మనవి చేశారు కాని వారికిగ్రామాలలో ఉన్న పరిస్థితి తెలియదు ప్రభుత్వపు అడవులు ఉన్నాయి అక్కడ కంచ, బంచరాయీ ఉన్నవి వేసవి కాలములో, 4 నెలలు పశువులు అడవికిపోయి మేసి వస్తున్నవి మిగతా 8 నెలలు వ్యవసాయదారుడు తనపశువులను తనఇంటిలో పెట్టుకొని పోషిస్తు న్నాడు మిగతా నాలుగు మాసాలకొరకు అడవులలో బంచరాయీ రిజర్వేషనుగా ఏర్పాటుచేస్తే ఏమీ అభ్యంతరంలేదని నా అభిప్రాయం

శ్రీ కె. వెంకటరావు అడవుల్లో చెట్లు మేకలుమేస్తే మనం ఊళ్ళో హాయిగా వుండవచ్చు! ఎవరిదో తినాలని ఎందుకు ? మీకు కావలసినదేమిటో చెప్పండి

శ్రీ ఇ. బసప్ప నేను చెప్పినది ప్రభుత్వం అంగీకరింపక పోవచ్చును గైరాన్, పోరంబోకు—ఈభూమిని రిజర్వేషన్ లేకుండా కల్టివేషన్‌కు యివ్వాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను

కొండాపురం గ్రామంలో ఒక హరిజనుడు పెట్టిన పెటిషను మంత్రిగారి దృష్టికి తెచ్చాను. అతను 10 సంవత్సరముల నుంచి కాష్తుచేస్తున్నాడు ఆ భూమికి 1957 సం.లో ఒక ఎక్స్-వాల్‌మన్‌కు పట్టా యివ్వబడినది అతనికి 30 ఎకరాల భూమిని యిచ్చారు. టెనెన్సీ అక్టు ననుసరించి ఒక ఫామిలీ హోల్డింగుకన్న ఎక్కువ ఉన్నది స్వంత వ్యవసాయం లేదు. ఆ భూమికి పట్టా

తీసుకొన్న తక్షణమే మరొకరికి అమ్ముకొన్నాడు ఇంకొక విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను గష్తీ నిశాన్ 14—పేరా 11 లో స్పష్టంగా ఉన్నది అంతకుముందు జారీ చేయబడినవన్నీ రద్దు చేయబడినట్లు 14 వ గష్తీ నిశాన్‌లో ఉన్నది ఆ విధంగా ఉన్నాకూడా పట్టా యివ్వడానికి ఎవరు బాధ్యులు? పట్వారీయా? గిర్దావరా? తాసీల్దారా? ఇవ్వకూడదని పర్ట్యులర్ జారీ అయినప్పటికీ, 1917 వ సం.లో పట్టా యిచ్చారు ఆ హరిజన కుటుంబమునకు అన్యాయం చేశారు ఇలాంటివి అనేక సమస్యలు ఉన్నవి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించి హరిజనులకు మేలు కలిగించాలి లావోనీ రూల్సు చేయాలి ప్రతి తాలూకా లెవెల్‌లో ప్రొహిబిటరీ ఆర్డరు బుక్స్ తయారై భూమి డిస్ట్రిబ్యూట్ చేసేటప్పుడు, లావోనీ కమిటీలు ఏర్పాటుచేసి డిస్ట్రిబ్యూట్ చేయాలని కోరుతూ విరమిస్తున్నాను

మిస్టర్ స్పీకర్ ఈనాటి సమావేశం రేపు ఉదయం 9 గంటలకు వాయిదా వేస్తున్నాను

(The House then adjourned till 9 a. m on Saturday, the 13th December, 1958.)